TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY




పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 184   బుధవారం 26-02-2025   పేజీలు : 06   వేల : 05/-

# వారిని బయటకు తీసుకరావడానికి సర్వశక్తులు ఉపయోగిస్తాం

## - సహాయ చర్యలలో భాగస్వామ్యమైన శాఖలు, సంస్థలతో సమీక్ష సమావేశం



**హైదరాబాద్ ఫిబ్రవరి 25 :** శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాద సంఘటనలు చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావడానికి దేశంలో అందుబాటులో ఉన్న అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణా రావు లు స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆద్వర్యంలోని మంత్రులబృందం మంగళవారం ఎస్ ఎల్ బి సి ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయ కార్యక్రమాలను నేడు స్వయంగా అంచనా వేశారు. అనంతరం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణలు ప్రాజెక్ట్ స్థలంలోని జేపి కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమాద సంఘటన జరిగిన విధానాన్నిరాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ తోసహా సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ, ఈ సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న వివిధ ఏజెన్సీల ప్రతినిధులు వివరించారు. ఎస్.ఎల్బీ.సి సంఘటన స్థలంలో 40 నుండి 50 మీటర్ల మేర బురద నిండుకుందని తెలిపారు. ఈ దుర్ఘటనలో 42 మంది సురక్షితంగా బయటికి రాగా, 8 మంది లోపల చిక్కుకున్నారని వివరించారు. బురద నీటిని వెలికి తీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నామని వివరించారు. ఎడమకాలువ టన్నెల్ లో 11 కిలోమీటర్ల తర్వాత నీటితో కలిగివుందని, అయినప్పటికీ 11 .5 కిలోమీటర్ల దూరం వరకు వివిధ ఏజెన్సీల రక్షణ బృందాలు వెళ్లగలిగాయని వివరించారు. 13 .50 కిలోమీటర్ల వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బీ.ఎం ) ఉందని, అక్కడికి వెళ్లే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నామని అన్నారు. ఇక్కడినుండి ఎయిర్ సప్లై పైప్ లైన్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైనదని అన్నారు. సొరంగంలో ఎంత దూరం వరకు బురద, నీరు ఉందనేది జీ.ఎస్.ఐ., ఎం.జీ.ఆర్.ఐ లు అధ్యయనం చేస్తున్నాయని వెల్లడించారు. చివరి 40 మీటర్లలో నీరు, బురద మట్టి తో ఉందని ఏవిధమైన రాళ్లు, ఇతర ఘన పదార్థాలు ఉన్నట్టు కనిపించడం లేదని స్పష్టం చేశారు. 15 అడుగుల ఎత్తులో, 200 మీటర్ల వరకు ఈ బురద ఉందని అన్నారు. ప్రస్తుతం టన్నెల్ లో 10 వేల ఘనపుటడుగుల (క్యూబిక్ మీటర్లు ) బురద ఉందని ప్రాధమికంగా అంచనా వేశామని, ఈ బురదనీటిని బయటికి తీయడమే ప్రధాన సవాలుగా ఉందని పేర్కొన్నారు. కన్వేయర్ బెల్ట్ కు మరమత్తులు జరుగుతున్నాయని, ఈ కన్వేయర్ బెల్ట్ కు రేపు సాయంత్రం లేదా ఎల్లుండి లోగా మరమత్తులు పూర్తవుతాయని తెలిపారు. ఈ కన్వేయర్ బెల్ట్ ద్వారా గంటకు 800 టన్నుల ఘణపుతడుల బురదను బయటికి తీయ వచ్చని అన్నారు. వీటిని మరింత త్వరిత గతిన వెలికి తీయడానికి అక్కడికి వెళ్లగలిగే జేసీపీ లను తీసుకు పోయేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టన్నెల్ లో గంటకు 3600 నుండి 5000 లీటర్ల ఊట నీరు వస్తుందని తెలిపారు. లోపలినుండి నీటితోపాటు, బురదను కూడా బయటికి తీయడానికి ఒకే పైప్ లైన్ వినియోగించనున్నామని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణా శాఖ స్పెషల్ సి.ఎస్. అర్వింద్ కుమార్, ఫ్రాణజా సీఎండీ ముషరాఫ్ అలీ, స్పెషల్ ఆఫీసర్ ఈ. శ్రీధర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ×+ చౌహన్, ాడు టన్నెల్ రంగ నిపుణులు క్రిస్ కూపర్, రాబిన్స్ కంపెనీ ప్రతినిధి గ్రేన్ మేకర్డ్, ఉత్తరాకండ్ లో ఇలాంటి దుర్గటనలో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన నిపుణుల బృందం, జేపీ కి చెందిన పంకజ్ గౌర్, నేవీ కి చెందిన మరికోస్, ప్రసాద్, ఆర్మీ కల్నల్ వికాస్, కల్నల్ సురేష్, మోర్త్ డైరెక్టర్ అన్షు కల్కు, చీం×ణజా (చీఫ్అశీఋశ్రీ ష్ట్రఅస్త్రష్ట్రఋఎం అఅటతీఋ ఎవజ) ,చీణ=ఖీ కమాండెంట్ ప్రసన్న, అగ్నిమాపక శాఖ రీజినల్ ఫైయిర్ ఆఫీసర్ సుధాకర్ రావు, హైడ్రా కు చెందిన పాపయ్య, ాజజూ అధికారి సదానందం,, ఉత్తర కాశీ టన్నెల్ రెస్క్యూ ర్యాట్ మైనర్స్ గ్రూప్ ప్రతినిధి ఫిరోజ్ కురేషి, నవయుగ కు చెందిన జీఌచీ కుమార్, ఇతర ఉన్నతాధికారుల బృందం హాజరయ్యారు.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై జ్యూడీషియల్ కమిషన్ వేయాలి

## - బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో జ్యూడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నిపుణుల అనుమతి తీసుకోకుండానే టన్నెల్ పనులు ప్రారంభించారన్న వార్తల నేపథ్యంలో ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత, అనుభవరాహిత్యమే కారణమని కేటీఆర్ మండిపడ్డారు. ఈ దుర్ఘటనలో చిక్కుకుని ఎనిమిది మంది కార్మికులు ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం హెలికాప్టర్లలో ఎన్నికల ప్రచారం చేస్తూ బిజీగా ఉన్నారని విమర్శించారు. సహాయక చర్యలను పర్యవేక్షించే తీరిక ముఖ్యమంత్రి లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 14 నెలల కాలంలో మూడు భారీ ప్రమాదాలు జరిగాయని, అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. ఖమ్మంలో పెద్దవాగు పూర్తిగా కొట్టుకుపోయిందని, హైదరాబాద్‌కు తాగునీటి సరఫరా కోసం నిర్మిస్తున్న సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిపోయి వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందన్నారు కేటీఆర్. తాజాగా, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్బీసీ) పనుల్లో భాగంగా నిర్మిస్తున్న టన్నెల్ కూలిపోవడంతో ఎనిమిది మంది కార్మికులు లోపల చిక్కుకున్నారని, 72 గంటలు గడిచినా ఇంకా వారిని బయటకు తీసుకురాలేకపోయారని వస్తున్న వార్తలపై కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏ చిన్న సంఘటన జరిగినా రాజకీయ లబ్ధి కోసం "లక్షల కోట్ల అవినీతి, వేల కోట్ల అవినీతి" అంటూ నానా యాగీ చేసిన కాంగ్రెస్ నాయకులు, కొంతమంది మేధావులు ఇప్పుడు ఏం చెప్తారని ప్రశ్నించారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నిపుణుల అనుమతి తీసుకోకుండా, ఆ సంస్థ ఇంజనీర్లు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకముందే టన్నెల్ పనులు ప్రారంభించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్న కేటీఆర్, నిజానిజాలను నిగ్గు తేల్చేందుకు జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ జ్యూడీషియల్ కమీషన్ తో విచారణ జరిపి సుంకిశాల రిటైనింగ్ వాల్ ఎందుకు కూలింది? ఎస్.ఎల్.బీ.సీ టన్నెల్ ప్రమాదానికి కారణాలను రాష్ట్ర ప్రజలకు తెలియచేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. ఒకవైపు సహాయ కార్యక్రమాలను వేగవంతంగా చేపడుతూనే, ఈ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేటీఆర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం, ఆర్మీ, ఇతర సంస్థల సహకారంతో ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను వెంటనే రక్షించేందుకు ప్రభుత్వం మరింత చొరవ చూపాలని కోరారు.

# ఫామ్ హౌస్ లో కూర్చుని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్న కెసిఆర్



**హైదరాబాద్ ఫిబ్రవరి 25 :** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫామ్ హౌస్ లో కూర్చుని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రజలు తిరస్కరించినా.. కెసిఆర్ లో మార్పు రాలేదని ఆరోపించారు. నిజామాబాద్ లోని పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ%॥% బిజెపి, బిఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎందుకు పోటీ చేయట్లేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కెటిఆర్, కెసిఆర్ ను బిజెపి కాపాడుతోందని, బిజెపికి మద్దతివ్వకుంటే అరెస్టు తప్పదని బెదిరించారని చెప్పారు.అమెరికా వెళ్లిన ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎందుకు రప్పించట్లేదని అన్నారు. రెడ్ కార్నర్ నోటీసు ఇమ్మంటే కేంద్రం ఎందుకు ఇవ్వట్లేదని, ఈ కార్ రేసింగ్ కేసులో కెటిఆర్ ను ఈడి ఎందుకు అరెస్టు చేయట్లేదని, ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్లలో కెసిఆర్ ఎందరో ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని, టిడిపి నుంచి తలసాని చేర్చుకుని, కాంగ్రెస్ నుంచి సబితని చేర్చుకుని మంత్రులను చేయలేదానని మండిపడ్డారు. దిల్లీ లో రాష్ట్ర ప్రాజెక్టులను మెట్రో విస్తరణను కేంద్రమంత్రులు అడ్డుకుంటున్నారని వెల్లడించారు. కృష్ణా జలాల్లో మన వాటా పెరగకుండా, ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం పనులకు కూడా అడ్డుపడుతున్నారని తెలియజేశారు. రుణమాఫీ చేసింది నిజమైతేనే, సన్న వడ్లకు రూ. 500 బోనస్ వస్తేనే కాంగ్రెస్ కు ఓటేయండని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# దేశంలోని 9.8 కోట్ల రైతుల ఖాతాల్లోకి ప్రధాన్ మంత్రి కిసాన్ నిధి జమ



**భాగల్పూర్(బీహార్) :** ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 19వ విడత కిస్తు రూ. 22000 కోట్లను దేశంలోని 9.8 కోట్ల రైతుల ఖాతాల్లోకి సోమవారం బదిలీ చేశారు. ఇదిలావుండగా ప్రధాని నరేంద్ర మోడీ బీహార్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ముఖ్యమంత్రి నితీశ్ కుమార్,అనేక మంది కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎంఎల్ఏలు, అధికారులు కూడా ఉన్నారు. దీనికి ముందు భారత అన్నదాతల జీవితాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ కట్టుబడి ఉందని ప్రధాని మోడీ అన్నారు. 'ఎక్స్' వేదికగా 'మై గవర్నమెంట్ ఇండియా' ఖాతా నుంచి ఆయన ఓ పోస్ట్ పెట్టారు. అందులో 'మా అన్నదాతలు, వారి జీవితాలను మెరుగుపరచడానికి మా నిబద్ధత పట్ల మేము గర్విస్తున్నాము' అని పేర్కొన్నారు.

# గొడవలకు, బూతులకు వైసిపి సభ్యులు కేరాఫ్ అడ్రస్ అయ్యారు

**అమరావతి ఫిబ్రవరి 25 :** అసెంబ్లీలో వైసిసి సభ్యులు గొడవ చేశారని.. వాళ్లు చేసిన గొడవకు తాము క్షమాపణ చెప్తున్నామని ఎపి ఉప ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. గొడవలకు, బూతులకు వైసిపి సభ్యులు కేరాఫ్ అడ్రస్ అయ్యారని పవన్ దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు అని ఆయన ఎద్దేవా చేశారు.న్యాయమూర్తులపైనే వైసిపి నేతలు అసభ్యకరమైన పోస్టులు పెట్టారని అన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. వైసిపి నేతల్లో ఇంకా మార్పు లేదని పేర్కొన్నారు. వైసిపి హయాంలో అభివృద్ధి కుంటుపడిందని.. అంతేకాక అడ్డగోలుగా దోపిడి చేశారని మండిపడ్డారు. 77 ఎకరాల అటవీ భూమిని పెద్దిరెడ్డి కబ్జా చేశారని ఆరోపించారు. గ్రామీణ నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందని.. అలాంటి ప్రభుత్వం మళ్లీ వస్తే.. పరిస్థితేంటి అని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అనేది ఆంధ్రుల సెంటిమెంట్ అని.. దాని ప్రైవేటీకరణను ఆపామని పవన్ గుర్తు చేశారు.

# ఉన్నపాటుగా కుప్పకూలిన బ్రిడ్జి ఇద్దరు కార్మికులు మృతి



దక్షిణ కొరియా : నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కుప్పకూలిపోవడంతో ఇద్దరు మృతి చెందగా, ఐదుగురికి తీవ్రగాయాలైన ఘటన మంగళవారం దక్షిణ కొరియాలో జరిగింది. సౌత్ కొరియా నగరం చెయోనాన్‌లో ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో క్రేన్ సాయంతో బ్రిడ్జికి సపోర్ట్‌గా ఉండే ఇనుప నిర్మాణాలను కార్మికులు తరలిస్తున్నారు. ఆ క్రమంలో.. అప్పటికే అమర్చిన ఐదు ఇనుప నిర్మాణాలు ఒక్కసారిగా ఒరిగిపోవడంతో.. ఉన్నపాటుగా బ్రిడ్జి కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్న మరో ముగ్గురి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరగొచ్చని అధికారులు చెబుతున్నారు. ఘటనపై ఆరా తీసిన తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సంగ్ మోక్ సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బ్రిడ్జి కూలుతున్న దృశ్యాలు అక్కడున్న ఓ కారులోని డ్యాష్ బోర్డు కెమెరాలో రికార్డయ్యాయి. కొరియా స్థానిక మీడియా సంస్థలు ఈ వీడియోను ప్రసారం చేశాయి. దక్షిణ కొరియా నేషనల్ ఫైర్ ఏజెన్సీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. సియోల్ కు 65 కిలోమీటర్ల దూరంలోని అన్ సియాంగ్ అనే ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి ఉన్నట్టుండి కుప్పకూలింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించినట్లు పేర్కొంది. గల్లంతయిన కార్మికుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా %ౌ% దక్షిణ కొరియా కార్మిక శాఖ గణాంకాల ప్రకారం.. పని ప్రాంతంలో మరణాలు ఆ దేశంలో గణనీయంగా నమోదవుతున్నాయి. 2020-23 మధ్యకాలంలో ఏకంగా 8 వేల మంది కార్మికులు మరణించారు.

# జర్మనీ ఛాన్సలర్‌గా ఫ్రెడరిక్ మెర్జ్...?




**బెర్లిన్ :** జర్మనీ ఛాన్సలర్ ఎన్నికల్లో ఫ్రెడరిక్ మెర్జ్ నేతృత్వంలోని సిడియు-సిఎస్‌యు కన్జర్వేటివ్ కూటమి విజయం సాధించింది. ఈ కూటమికి 28.6శాతం ఓట్లతో 208 స్థానాలు లభించాయి. దీంతో ఫ్రెడరిక్ కొత్త ఛాన్సలర్‌గా ఎన్నికవనున్నారు. ఇక మితవాద కూటమికి చెందిన ఆల్టర్‌నేటివ్ ఫర్ జర్మనీ (ఎఎఫ్‌డి) రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ కూటమికి 20.8శాతం ఓట్లతో 152 స్థానాలు లభించాయి. ప్రస్తుత అధ్యక్షులు ఓల్ఫ్ షుల్జ్ నేతృత్వంలోని సోషల్ డెమొక్రాటిక్ పార్టీ (ఎస్‌డిపి) 120 స్థానాలు గెలుచుకుంది. జర్మనీ పార్లమెంట్ దిగువ సభ అయిన బుండెస్టాగ్‌లో 630 స్థానాలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి. యూరప్‌లోనే అతిపెద్దదైన జర్మనీ ఆర్థిక వ్యవస్థ ప్రతిష్టంభనకు గురవుతోందన్న ఆందోళనలు, వలసలకు సంబంధించిన అంశాలు, ఉక్రెయిన్‌లో యుద్ధం వంటివి అనిశ్చితిని కలగజేస్తున్న తరుణంలో కీలకమైన ఈ ఎన్నికలు జరగడంతో ప్రపంచం దృష్టిపై వీటిపై పడింది.

# యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై ట్రంప్ వేటు
## మరి కొందరికి నిరవధిక వేతన సెలవు

**వాషింగ్టన్:** ట్రంప్ ప్రభుత్వం యూఎస్ ఎయిడ్ సంస్థపై కక్ష కట్టినట్లు కన్పిస్తోంది. ఆ సంస్థ అందిస్తున్న విదేశీ సాయాన్ని ఇప్పటికే నిలిపివేసిన ప్రభుత్వం.. తాజాగా ఉద్యోగులపై వేటు వేసింది. 1,600 మందిని ఇంటికి సాగనంపింది. అమెరికా వెలుపల పనిచేస్తున్న కొందరికి నిరవధిక వేతన సెలవు మంజూరు చేసింది. ఇప్పుడు ఆ కార్యాలయంలో కీలక విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మాత్రమే మిగిలారు. 'సిబ్బందిని కుదించాలన్న చర్య కారణంగా మీపై ప్రభావం పడుతుందన్న విషయాన్ని తెలియజేసేందుకు విచారిస్తున్నాము' అంటూ సిబ్బందికి ఈ-మెయిల్స్ పంపారు. ఈ సమాచారాన్ని అందుకున్న వారు 24వ తేదీన ప్రభుత్వ సర్వీసును వదిలేయాల్సి ఉంటుందని అందులో తెలియజేశారు. ప్రస్తుతం యూఎస్ ఎయిడ్‌లో నాయకులు, కీలక విధులు నిర్వహిస్తున్న కొందరు సిబ్బంది మాత్రమే మిగిలారు. 'కొన్ని కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తులు, ముఖ్య నాయకులు, నిర్దిష్ట కార్యక్రమాల కోసం ఉద్దేశించిన వారు మినహా యూఎస్ ఎయిడ్ నేరుగా నియమించుకున్న సిబ్బంది మొత్తం పాలనా సంబంధమైన సెలవులో ఉన్నట్లుగా పరిగణిస్తాం' అని యూఎస్ ఎయిడ్ ఉద్యోగులకు పంపిన నోటీసుల్లో తెలిపారు. నిరవధిక వేతన సెలవు లేదా పాలనా సంబంధమైన సెలవు అంటే ఉద్యోగిని తాత్కాలికంగా విధుల నుండి తప్పించడం అన్న మాట. అయితే వేతనాలు మాత్రం చెల్లిస్తూ ఉంటారు. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఆయన సన్నిహితుడు ఎలన్ మస్క్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. వాటిలో తాజా నిర్ణయం కూడా ఒకటి. గత ఆరు దశాబ్దాలుగా యూఎస్ ఎయిడ్ సంస్థ విదేశాలకు అందిస్తున్న సాయానికి వీరిద్దరూ ఇప్పటికే బ్రేక్ వేశారు. గత నెల 20న అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన వెంటనే యూఎస్ ఎయిడ్ విదేశీ సాయంపై ట్రంప్ 90 రోజుల పాటు నిషేధాన్ని విధించారు. ఆకలి, ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతున్న పలు పేద దేశాలకు యూఎస్ ఎయిడ్ ఆర్థిక సాయాన్ని అందిస్తోంది.

# ముస్లింల ఓట్లు అడిగే వారు మతకలహాలు నివారించలేకపోయారు

**పాట్నా :** లాలూ ప్రసాద్ యాదవ్ సారథ్యం లోని ఆర్జేడీ కాంగ్రెస్ మహాఘట్ బంధన్ కూటమిపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ' అధికారంలో ఉన్నప్పుడు ముస్లింల ఓట్లు పొందుతారు. కానీ మత కలహాలను నివారించడంలో విఫలం అయ్యారు ' అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ , రాష్ట్ర గవర్నర్ అరిఫ్ మహ్మద్ ఖాన్ తదితరులు సోమవారం భాగల్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. 1989లో భాగల్‌పూర్‌లో జరిగిన మతకలహాల్లో దాదాపు వెయ్యిమంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో నితీశ్ కుమార్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. '2005లో తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చే వరకు పరిస్థితి ఏమిటి? రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా ఉంది. ఫలితంగా ప్రజలు రాత్రి పొద్దుపోయే వరకు నిద్రపోయే వారు కాదు. ముస్లింల ఓట్లు అడిగే వారు దీన్ని నిలువరించలేకపోయారు ' అని పేరు చెప్పకుండానే ఆర్జేడీ కాంగ్రెస్ పార్టీల కూటమిపై నితీశ్ కుమార్ విమర్శలు చేశారు. 1990 లో అధికారం లోకి వచ్చిన ఆర్జేడీ ప్రభుత్వం కొనసాగిన 15 ఏళ్ల పాటు భాగల్‌పూర్ నిందితులకు శిక్ష పడలేదన్నారు. తమ ప్రభుత్వం బీహార్‌లో ఏర్పాటైన తరువాతనే రాష్ట్రంలో పరిస్థితులు మారాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనతో జరిగిన మత కలహాల్లో దోషులపై విచారణ జరిగిందని, వారికి శిక్ష పడిందని చెప్పారు.

# ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా ఎన్నిక

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా ఎన్నిక అనంతరం అధికార, ప్రతిపక్షాల నినాదాల నడుమ సభ సోమవారం 15 నిమిషాల సేపు వాయిదా పడింది. బిజెపిని 'దళిత వ్యతిరేకి, సిక్కు వ్యతిరేకి' అని ఆప్ సభ్యులు ఆరోపించారు. మూడు సార్లు బిజెపి ఎంఎల్‌ఎ విజేందర్ గుప్తా సోమవారం ఎనిమిదవ ఢిల్లీ శాసనసభ తొలి సెషన్‌లో స్పీకర్‌గా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక కోసం ముఖ్యమంత్రి రేఖా గుప్తా, క్యాబినెట్ మంత్రి రవీందర్ ఇంద్రాజ్ రెండు తీర్మానాలు ప్రవేశపెట్టారు. మంత్రులు మన్‌జిందర్ సింగ్, పర్వేశ్ వర్మ తీర్మానాలను సమర్థించారు.తీర్మానాలను సభ మూజువాణి వోటుతో ఆమోదించింది. ప్రోటెమ్ స్పీకర్ అర్విందర్ సింగ్ లవ్లీ నిర్వహించిన ఎన్నిక అనంతరం కొత్త స్పీకర్ విజేందర్ గుప్తాను ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకురాలు ఆయన ఆసనం వరకు తోడ్కొని వెళ్లారు. కొత్త స్పీకర్‌ను ముఖ్యమంత్రి రేఖా గుప్తా అభినందిస్తూ, 'మీ అనుభవం, పరిజ్ఞానంసభలో విలువైనవిగా ఉంటాయి. మేము మాట్లాడేందుకు, మా అభిప్రాయాలు వ్యక్తం చేసేందుకు అవకాశం లభిస్తుంది. మీరు ఈ స్థాయికి చేరుకోవడానికి కష్టపడ్డారు. కానీ అటువంటి ఇబ్బందులు భవిష్యత్తులో ఎదురుకావని, మీరు సభకు సమర్థంగా సారథ్యం వహిస్తారని ఆశిస్తున్నాను' అని చెప్పారు. ప్రతిపక్ష నాయకురాలు ఆతిశీ కొత్త స్పీకర్ విజేందర్ గుప్తాకు శుభాకాంక్షలు తెలియజేస్తూనే, బిజెపి తీరు పట్ల నిరాశ వ్యక్తం చేశారు. 'దళిత వ్యతిరేకి, సిక్కు వ్యతిరేకి అయిన పార్టీ ఢిల్లీ అసెంబ్లీకి సారథ్యం వహిస్తుండడం దురదృష్టకరం. బిజెపి తన దళిత వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తూ ముఖ్యమంత్రి కార్యాలయంలో నుంచి బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్, షహీద్ భగత్ సింగ్ చిత్రపటాలను తొలగించింది' అని ఆతిశీ ఆరోపించారు

# రష్యా బలగాలు వైదొలగాలని కోరుతూ ఐరాసలో ఉక్రెయిన్ తీర్మానం



తమ భూభాగం నుంచి రష్యా బలగాలు తక్షణమే వైదొలగాలని కోరుతూ ఉక్రెయిన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అమోదించింది. ఈ తీర్మానంపై సోమవారం రాత్రి ఓటింగ్ జరిగింది. మరోవైపు, ఉక్రెయిన్ సమస్యను త్వరగా పరిష్కరించే ఉద్దేశంతో రష్యాతో అకస్మాత్తుగా ట్రంప్ చర్చలు జరపడంతో అమెరికా, ఉక్రెయిన్‌ల మధ్య విభేదాలు, ఉద్రిక్తతలు తలెత్తాయి. మాస్కోతో సంబంధాలపై ట్రంప్ ప్రభుత్వ అసాధారణ రీతిలో వైఖరిని మార్చుకోవడంతో యూరప్ కూటమితో కూడా అమెరికాక సంబంధాలు ఇబ్బందుల్లో పడ్డాయి. గత వారంలో జరిగిన ప్రాథమిక చర్చల్లో తమను, ఉక్రెయిన్‌ను బహిష్కరించారంటూ యురోపియన్ నేతలు ఆగ్రహంగా ఉన్నారు. ఉక్రెయిన్‌పై ఐక్యరాజ్య సమితి పెట్టే తీర్మానాన్ని తాము సమర్థించేది లేదని ట్రంప్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ తీర్మానానికి పోటీగా చివరి నిముషంలో తమ స్వంత తీర్మానాన్ని ప్రతిపాదించారు. దానికి మద్దతునివ్వాలని మిత్రపక్షాలను కోరుతున్నారు. భద్రతా మండలిలో కూడా తమ ప్రతిపాదనను ఓటింగ్‌కు పెట్టాలని అమెరికా భావిస్తోంది. సోమవారం రాత్రి ఈ ఓటింగ్ జరుగుతుందని భావిస్తున్నారు.

# పుతిన్‌కు జిన్‌పింగ్ ఫోన్

**బీజింగ్ :** చైనా, రష్యాలు నిజమైన మిత్ర దేశాలని, పరస్పరం మద్దతునిచ్చుకుంటూ సహకరించుకుంటా యని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ప్రభుత్వ మీడియా జిన్హువా వార్తా సంస్థ సోమవారం తెలిపింది. "చైనా, రష్యాలు మంచి ఇరుగు పొరుగు దేశాలని చరిత్రను, వాస్తవాలను చూసినట్లైతే అర్థమవుతుంది. అవి ఏనాడూ దూరం జరిగిపోవు. సుఖ దుంఖాలు పంచుకునే నిజమైన స్నేహితులు, ఒకరికొకరు మద్దతునిచ్చుకుంటూ ఉమ్మడి అభివృద్ధిని సాధిస్తాయి." అని జిన్‌పింగ్ పేర్కొన్నారు. పుతిన్ కోరిక మేరకు సోమవారం ఇరువురు నేతలు ఫోన్ కాల్‌లో మాట్లాడుకున్నారని జిన్హువా తెలిపింది. ఇరు దేశాల మధ్య సైనిక, వాణిజ్య సంబంధాలు బలోపేతమయ్యాయి. చైనా, రష్యా సంబంధాలకు విశిష్టమైన వ్యూహాత్మక విలువ వుందని, తమ సంబంధాలు మరే ఇతర పక్షాన్ని లక్ష్యంగా చేసుకోవని జిన్‌పింగ్ పేర్కొన్నారు. తృతీయ పక్షం వల్ల ప్రభావితం కూడా చెందబోవని స్పష్టం చేశారు. చైనా, రష్యా అభివృద్ధి వ్యూహాలు, విదేశాంగ విధానాలు వుంటాయని దీర్ఘకాలికమైనవని ఆయన చెప్పారు. అంతర్జాతీయ పరిస్థితుల్లో ఎన్ని మార్పులు వచ్చినప్పటికీ రష్యా, చైనా సంబంధాలు సజావుగా ముందుకు సాగుతాయని, ఇవి పరస్పర అభివృద్ధికి, పునరుజ్జీవనానికి సాయ పడతాయని చెప్పారు. అంతర్జాతీయ సంబంధాల్లో సుస్థిరతను, సానుకూల శక్తిని చొప్పిస్తుందని అన్నారు. ఉక్రెయిన్‌లో సంక్షోభం చెలరేగిన సమయంలో ఆ సమస్యను పరిష్కరించడానికి తాను కొన్ని ప్రతిపాదనలు చేసిన విషయాన్ని జిన్‌పింగ్ గుర్తు చేశారు.

# రాజకీయ పార్టీని ప్రకటించనున్న విద్యార్థి బృందం



**ఢాకా :** బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చివేతలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి బృందం నూతన రాజకీయ పార్టీని ప్రకటించనుంది. మరో రెండురోజుల్లో రాజకీయపార్టీ పేరు ప్రకటించనున్నట్టు సంబంధిత వర్గాలు సోమవారం తెలిపాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా స్టూడెంట్స్ ఎగైనెస్ట్ డిస్క్రిమినేషన్ (ఎస్ఏడీ) అధ్యక్షుడు నహిద్ ఇస్లాం నేతృత్వంలో ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తంగా తిరుగుబాటుగా మారింది. ఆందోళనలతో దేశవ్యాప్తంగా చెలరేగిన హింసాత్మక ఘటనల్లో వెయ్యిమందికి పైగా మరణించారు. దీంతో షేక్ హసీనా గతేడాది ఆగస్టులో భారత్‌కు పారిపోయారు. అనంతరం నోబెల్ బహుమతి గ్రహీత ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం కొలువుతీరిన సంగతి తెలిసిందే. నహిద్ ఇస్లాం ఈ ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా ఉన్నారు. కొత్తగా ఏర్పడనున్న రాజకీయ పార్టీకి కన్వీనర్‌గా నహిద్ ఇస్లాం బాధ్యతలు చేపట్టనున్నట్లు పేరు వెల్లడించేందుకు ఇష్టపడని వర్గాలు తెలిపాయి. నూతన పార్టీకి నాయకత్వం వహించడంపై దృష్టిసారించేందుకు నహిద్ ఇస్లాం తాత్కాలిక ప్రభుత్వ సలహాదారు పదవికి సైతం రాజీనామా చేయనున్నారని పేర్కొన్నాయి. యువకుల నేతృత్వంలోని పార్టీ దేశ రాజకీయాల్లో గణనీయమార్పులు తీసుకురాగలదని పలువురు రాజకీయ విశ్లేషకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది చివరినాటికి బంగ్లాదేశ్‌లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని ఇటీవల ముహమ్మద్ యూనస్ ప్రకటించారు. అయితే ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు ఆసక్తి లేదని ప్రకటించారు.

# ఐదు నెలల తరువాత హిజ్బుల్లా నేత హసన్ నస్రల్లా అంత్యక్రియలు



**లెబనాన్:** ఇజ్రాయిల్ వైమానిక దాడిలో మరణించిన ఐదు నెలల తరువాత హిజ్బుల్లా నాయకుడు హసన్ నస్రల్లా అంత్యక్రియలు ఆదివారం నిర్వహించారు. లెబనాన్ రాజధాని బీరుట్‌లోని స్పోర్ట్స్ సిటీ స్టేడియంలో జరిగిన ఈ అంత్యక్రియలకు వేలాదిమంది జనం తరలివచ్చారు. ఐదు నెలల క్రితం లెబనాన్‌పై ఇజ్రాయిల్ వైమానిక దళం వందల బాంబులతో జరిపిన దాడిలో హసన్ నస్రల్లా మరణించారు. అంత్యక్రియలకు ముందు నిర్వహించిన అంతిమయాత్రలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. శవపేటికపై పువ్వులు, దుస్తులు విసిరి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లెబనాన్‌లో గత 20 ఏళ్లలో జరిగిన అతి పెద్ద అంత్యక్రియులుగా హసన్ నస్రల్లా అంత్యక్రియలను అధికారులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మోహమ్మద్ బాగర్ ఖలీబాఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగీలతో పాటు లెబనాన్ పార్లమెంట్ స్పీకర్, ప్రధానమంత్రి ప్రతినిధులు కూడా హాజరయ్యారు. వేలాదిగా సాధారణ ప్రజలు తరలిరావడంతో వారిలో ఎక్కువ మందికి స్టేడియంలో ప్రవేశించడానికి అవకాశం కలగలేదు. స్టేడియం బయట భారీ తెరలను ఏర్పాటు చేశారు. నస్రల్లా అంత్యక్రియలు జరుగుతున్న సమయంలోనూ ఇజ్రాయిల్ వైమానిక దళ విమానాలు తక్కువ ఎత్తులో స్టేడియంపైన ఎగిరాయి. అంత్యక్రియలకు హాజరైన జనం ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హిజ్బుల్లా వ్యవస్థాపకుల్లో హసన్ నస్రల్లా ఒకరు. ఈ గ్రూపునకు దాదాపు 30 ఏళ్లపాటు నాయకత్వం వహించారు. ఇరాన్, యెమెన్, పాలస్తీనా, ఇరాక్ వంటి దేశాల్లోనూ హసన్ నస్రల్లాకు అభిమానులు, మద్దతుదారులు ఉన్నారు.

# బీహార్‌లో టెంపో, ట్రక్ ఢీకొని ఏడుగురు మృతి


**పాట్నా:** బీహార్‌లోని పాట్నా జిల్లాలో ఓ టెంపో ట్రక్‌ను ఢీకొనడంతో టెంపోలో ప్రయాణిస్తున్న ఏడుగురు మృతి చెందారని పోలీసులు సోమవారం తెలిపారు. మసౌరి ప్రాంతంలోని నూరా వంతెన వద్ద ఆదివారం రాత్రి ఈ ప్రమాదం జరిగినట్లు వారు వివరించారు. రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ బాధను వ్యక్తం చేశారు. 'వారి కుటుంబాలకు హృదయపూర్వ సంతాపం తెలియజేసుకుంటున్నాను' అని తెలిపినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తన ప్రకటనలో పేర్కొంది. 'వాహనాలు ఢీకొన్న సమాచారం అందగానే పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారని, ఆదివారం రాత్రి 9.30 గంటలకు ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. ఏడుగురు అక్కడికక్కడే చనిపోయారు' అని మసౌరి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ పిటిఐ వార్తా సంస్థకు తెలిపారు. చనిపోయిన వారిని గుర్తిస్తున్నామని, ఇంత వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని, దర్యాప్తు కొనసాగుతోందని కూడా ఆయన తెలిపారు.

# స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన జూకంటి శ్రీకాంత్




**కూకట్ పల్లి (మన వెలుగు ) ఫిబ్రవరి 25:** తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ స్పోర్ట్స్ మీట్ 2025 పేరుతో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జూకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం టాస్క్ వేసి క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో వారికి ఉన్న ఆసక్తిని చూపించుకునే అవకాశం దక్కుతుందని ఆయన తెలియజేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి శుభ పరిణామం అని ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం పాల్గొని విద్యార్థులను ప్రేరేపించేలా వారికి మంచి ప్రగతి సూత్రాలను వివరించారని తెలిపారు. స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం ద్వారా క్రీడారంగంలో ప్రతిభ కనబరిచే విద్యార్థులను గుర్తించి వారిని మరింత ఉన్నత స్థానానికి తీసుకొని వెళ్లేలా కృషి చేయడానికి ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో కూకట్ పల్లి టీమ్ నుండి వర్షిత్, రాధా శ్రీ, సందీప్, సుకుమార్, అహ్మద్, అరవింద్, అఖిల్ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడంలో శ్రీకాంత్ ప్రముఖ పాత్రను పోషించారు.

# ప్రజలపై మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలి



**కూకట్పల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 25:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ కళ్యాణి నగర్ లో, ఫతేనగర్ డివిజన్ లోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయంలో కూకట్ పల్లి లోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానంలలో నిర్వహిచిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి ఆలయకమిటీల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చరణలతో మధ్య అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు సత్యం శ్రీరంగంని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ హరిచంద్, మాజీ కార్పొరేటర్ కృష్ణగౌడ్, కంచి మహేందర్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ముదిరాజ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, రాజు ముదిరాజ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ లు నరసింహారావు, నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు వరహాల స్వామి, గుండ జ్యోతి, భాస్కర్, వెంకట్ రావు,శారద, శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్టే ప్రసన్న కుమార్, మహేందర్, శేఖర్ గజానంద్, హేమంత్, రాము గౌడ్, ప్రసన్న, భక్తులు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

## - పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలు






**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 25 :** ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతలు సమర్ధవంతంగా అమలు అయ్యేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పి తెలిపారు. జిల్లా లోని ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పి స్వయంగా పరిశీలించి భద్రత పరంగా చేయవలిసిన ఏర్పాట్ల గురించి అదికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ..ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచే ఎన్నికల ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 71 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 53 పట్టభద్రులు,18 ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పోలీస్ కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘించినట్లు గమనించిన వెంటనే డైల్ 100 నంబర్కు సమాచారం అందించాలని సూచించారు. ఎస్పీ వెంట మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి , ఎస్ఐ రాజు మరియు సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ పరువు తీసిన లిక్కర్ రాణి కవిత

**మహబూబాబాద్** పర్యటనలో ఎమ్మెల్సీ కవిత రైతుల పై కపట ప్రేమ చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు.పది ఏళ్లు అధికారంలో ఉన్నపుడు మిర్చి రైతులు గుర్తుకు రాలేదు,ఖమ్మం జిల్లాలో మిర్చి రైతులకు సంకెళ్ళు వేసి జైలు కు పంపిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని ధ్వజమెత్తారు.పది ఏళ్ళలో మిర్చి కి 25,000 వేల మద్దతు ధర ఎందుకు కల్పించలేక పోయారు...?ఈరోజు వచ్చి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మీద వ్యక్తిగత కక్ష సాధింపు సరైనది కాదు...రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కేసీఆర్ కుటుంబం ఆరోపణలు చేస్తున్నది..తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు అని తెలిపారు.వరదలు వచ్చినప్పుడు బిఆర్ఎస్ నాయకులు తిరిగినం అని చెప్తున్నారు సిగ్గు చేటు.ప్రతి నష్టపోయిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉన్నది,ప్రతి కుటుంబానికి ఎవరైతే నష్టపోయిల్లో అందరికీ కూడ నష్టపరిహారం ఇచ్చింది.ఆ రోజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కరూ కూడా కనిపించలేదు.అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా ఉన్న కవిత లిక్కర్ స్కామ్ లో తెలంగాణ పరువును బజారున పడేసిన ఎమ్మెల్సీ కవిత ఈరోజు రేవంత్ రెడ్డి పై వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు.కేవలం అవినీతిపై పోరాటం చేసిన క్రేజీవాల్ తో సన్నిహితంగా ఉండి అయేనే రాజకీయాన్నె మనుగడకు ప్రశనర్ధకం గా మారింది ఈరోజు డిపాజిట్ కూడా గల్లంతు అయ్యింది డిల్లీలో అంటే కేవలం కవిత చేపట్టే.క్రేజీవాల్ అవినీతి మీద పోరాటం చేసిండు ఆయనని కూడా లిక్కర్ స్కాంకు అనువయించి ఆరోపణలు ఎదుర్కోవడానికి కారణం కూడా కవితే,అలాంటి మచ్చలేని నాయకుడ్ని కనుమరుగు చేసిన ఘనత కవితకే దక్కుతుంది.తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది తల్లి సోనియా గాంధీ ,కాంగ్రెస్ పార్టీ,మేము ఎంపీలు అందరం కలిసి పోరాటం చేసిన తెలంగాణలో నువ్వు,మీ నాయన కెసిఆర్ మీ అన్న కేటీఆర్ మీ బావ హరీష్ రావు పదవులు అనుభవించారంటే అది కాంగ్రెస్ పార్టీ భిక్షే అని మర్చిపోవద్దు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకపోవడం చూస్తే విఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ఒక్కటే అని అర్థమవుతున్నది.పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పరోక్షంగా బిజెపికి కూడా బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన సంగతి తెలంగాణ ప్రజానీకానికి తెలుసు.మరోసారి కూడా రుజువు అయింది ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకపోవడం పరోక్షంగా బిజెపికి మద్దతిస్తున్నట్లు కూడా స్పష్టమవుతున్నది.తెలంగాణలో బిజెపి పార్టీకి బీఆర్ఎస్ పార్టీకి స్థానం లేదు ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అంతా అవినీతే జరిగింది,లక్షల కోట్లు కుంభకోణం చేసి దోచుకున్న సంగతి ప్రజలకు తెలుసు ఖబర్దార్ కవిత ఇలాంటి మాటలు మాట్లాడితే సరైనది కాదు అని ఎంపీ బలరాం నాయక్ తీవ్రంగా మండిపడ్డారు

# ఎమ్మెల్సీ పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి




**ములుగు (మన వెలుగు) ఫిబ్రవరి 25:** ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 628 మంది ఉన్నారని వివరించారు. 09 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ఒక ఏ.పీ.ఓ, ఇద్దరు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు. 09 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని, వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ అందించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26 వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు

# సాంబ శివుని సన్నిధిలో కుంకుమ పూజలు, గీతా హవణ యజ్ఞం





**బుగ్గారం (మన వెలుగు) ఫిబ్రవరి 25 :** మహా శివరాత్రి జాతర ఉత్సవాలలో భాగంగా బుగ్గారంలోని సంతాన సాఫల్య శ్రీ సాంబ శివ నాగేశ్వర ఆలయంలో మంగళ వారం మాతలచే కుంకుమ పూజలు, జంటలచే గీతా హవణ యజ్ఞం లు నిర్వహించారు.ఆలయ కమిటి చైర్మన్ మసర్థి రాజిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ శ్రీహరి మౌన స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో పలువురు వేద పండితులు మాతలచే కుంకుమ పూజలు చేయించారు. లోక కళ్యాణం కోసం మాతలు అత్యంత భక్తి శ్రద్ధలతో లక్ష్మీ దేవిని అష్టోత్తర శతనామావళితో అర్చన చేశారు. సామూహికంగా మంగళ హారతులు ఇచ్చి అమ్మవారికి అర్పించారు. 18 కుండలాలతో గీతా హవణ యజ్ఞం...బుగ్గారంలోని శ్రీ సాంబశివ నాగేశ్వర ఆలయ ప్రాంగణంలో 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.మంగళ వారం 18 కుండలాలచే గీతా హవణ యజ్ఞం నిర్వహించారు. మంచిర్యాల జిల్లా రోటిగూడెం లోని గీతా ధర్మ ప్రచార కేంద్రం నిర్వహకులు శ్రీశ్రీశ్రీ - శ్రీ హరి మౌన స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వేద పండితులు, శ్రీ మద్భగవద్గీత సత్సంగ వెల్ఫేర్ సొసైటీ మంచిర్యాల బృందంచే గీతా పారాయణం చేశారు. పలువురు పండితులు, ఆధ్యాత్మిక ప్రముఖులు ప్రసంగిస్తూ భక్తి, పూజలు, యజ్ఞాలు, లోక కళ్యానార్థం చేసే యజ్ఞ - యాగాల గూర్చి, వాటి ఫలితాల గురించి వివరించారు.బుగ్గారంలోని హమాలీ సంఘం ఆధ్వర్యంలో చేసిన శుచి - రుచి కరమైన వంటకాలతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శివ దీక్షా స్వాములు, ఆలయ కమిటి చైర్మన్ మసర్థి రాజిరెడ్డి, ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సుద్దాల శరత్ చందర్, వేద పండితులు శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి, పడాల రామస్వామి, ముంజ నారాయణ గౌడ్, అగస్ట మహారాజ్, ప్రమోద్ శర్మ, కంచర్ల శివ శంకరాచారి, ఆలయ అర్చకులు సాత్పడి రంగయ్య, శ్రీ పేరంబూదూరు రామకృష్ణ స్వామి, శ్రీ మద్ భగవద్గీత సత్సంగ వెల్ఫేర్ సొసైటీ మంచిర్యాల బృందం గురువు దాసరి భక్త రాజేశం, వేముల రాజమౌళి, సీహెచ్ రాం బాబు, టి.మనోహర్, ఎస్.రాజన్న, టి. మదూకర్, వి.రమాదేవి, టి.హేమలత, జి.లక్ష్మీ, ఎ.వినోద, పి.విజయ లక్ష్మి, ఎస్.అనసూర్య, ఆలయ కమిటీ సభ్యులు కటుకూరి అంజయ్య, బొద్దుల లక్ష్మణ్, పొలంపల్లి మల్లేశం, పెద్దనవేణి రాఘయ్య, తాడేపు లింగన్న, కొత్తపల్లి గంగాధర్, బిఆర్ఎస్ నాయకులు దసర్తి పూర్ణ చందర్, భారతపు రాజ శేఖర్, ఆకుల శేఖర్, గంగన్న, తదితరులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పురస్కరించుకొని జిల్లాలోని ఆలయాలలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు



**సారంగాపూర్ (మన వెలుగు) ఫిబ్రవరి 25 :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని పెంబట్ల కోనాపూర్ గ్రామంలో గల పుణ్యక్షేత్రం దుబ్బ రాజన్న స్వామి, మల్లాపూర్ మండల కేంద్రంలో గల కనక సోమేశ్వర స్వామి జాతరల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశిం చారు. మహాశివరాత్రి సందర్భంగా జరుగు జాతరకు ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచిం చారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.అనంతరం ఆలయంలో స్వామీ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.జిల్లా ఎస్పీ వెంట రూరల్ సీఐ కృష్ణ రెడ్డి , సారంగాపూర్ ఎస్ఐ దత్తాద్రి, మల్లాపూర్ ఎస్ఐ రాజు ఉన్నారు.

# జీవితంలో అనుసరించాల్సిన విషయాలు..!



గరుడ పురాణం అనుసరించడం వల్ల మన జీవన పద్ధతులు మెరుగుపడతాయి. ఇందులో చెప్పబడిన విషయాలు కర్మతో నిమిత్తం పెట్టుకుని ఉంటాయి. కర్మ ఆధారంగా మానవుడు మరణానంతరం ఎలా జీవించాలన్నది ఇందులో వివరిస్తారు. ఈ పురాణం జీవితంలో వచ్చే సమస్యలను ఎలా పరిష్కరించాలో చెప్పడం వల్ల మన జీవన విధానంలో మార్పులు తీసుకురావచ్చు. విష్ణువు నోటి నుండి వచ్చినట్లు చెప్పబడిన గరుడ పురాణంలో జ్ఞానం, నీతి, త్యాగం, తపస్సు, రహస్యాలు, పరలోక జీవితం వంటి అంశాలు పొందుపరచబడ్డాయి. ఈ పురాణంలో మానవుడు సంతోషకరమైన జీవితం గడపడానికి అనుసరించవలసిన రహస్యాలు ఉన్నాయి. ఇందులోని విషయాలు జీవితంలో వచ్చే పెద్ద నష్టాలను ఎలా నివారించాలో సూచిస్తాయి. గరుడ పురాణం ప్రకారం మనం కొన్ని ముఖ్యమైన సమస్యలను ముందుగానే గుర్తించి వాటిని నివారించవచ్చు. ఈ పురాణంలో నాలుగు ముఖ్యమైన అంశాలను వదలకుండా అనుసరించాలని సూచిస్తారు. వాటిని సగంలో వదిలిపెట్టకూడదట. ఎవరైనా డబ్బు అప్పుగా తీసుకుంటే త్వరగా చెల్లించడంలో ఆలస్యం చేయరాదు. తద్వారా అప్పు తిరిగి చెల్లించడం మాత్రమే కాకుండా స్నేహం లేదా సంబంధాలను కూడా కాపాడుకోవచ్చు. అప్పు సకాలంలో తిరిగి ఇవ్వకపోతే అది సంబంధాలకు తగినంత హాని చేస్తుంది. ఏదైనా వ్యాధి కలిగినపుడు డాక్టర్ సూచించిన విధంగా మందులు పూర్తిగా తీసుకోవాలి. సగం మానేయడం వలన వ్యాధి మరింత తీవ్రమవుతుంది. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని గరుడ పురాణం హెచ్చరిస్తుంది. చిన్న మంట కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. ఒక చిన్న నిప్పు రవ్వ గనక మిగిలిపోతే అది తరువాత పెరిగి అన్నింటినీ బూడిద చేస్తుంది. అందుకే ఎక్కడైనా మంట ఉంటే దానిని పూర్తిగా ఆర్పివేయాలని గరుడ పురాణం చెబుతుంది. శత్రువుతో ఉన్న విభేదాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి. శత్రుత్వాన్ని త్వరగా ముగించకపోతే భవిష్యత్తులో ఆ శత్రువు మరింత ప్రమాదకరంగా మారవచ్చు. శత్రువు చేసే హానిని ముందుగానే గుర్తించి శాంతియుత మార్గంలో పరిష్కారం కనుగొనడం ఉత్తమం. గరుడ పురాణం ప్రకారం ఈ నాలుగు విషయాల్లో నిర్లక్ష్యం చేయడం అనేక సమస్యలకు దారితీస్తుంది. అందుకే వాటిని సగంలో వదిలిపెట్టకుండా పూర్తి స్థాయిలో జాగ్రత్తగా అనుసరించాలని సూచించబడింది.

# రాజస్థాన్‌లో మిస్టీరియస్ టూరిస్ట్ ప్లేసులు..!



రాజస్థాన్ భారతదేశంలో ఉన్న అత్యంత అందమైన రాయల్టీతో నిండిన రాష్ట్రం. ఇది అత్యంత వైభవంతో కూడిన సంస్కృతి అపూర్వమైన చరిత్ర కలిగి ఉంది. రాజస్థాన్‌ను సందర్శించడం అంటే ఒక కలలో అడుగు పెట్టినట్లే ఉంటుంది. వేల ఏళ్ల నాటి కోటలు రాజవంశాల గాథలు మనకు కొత్తగా తెలుస్తాయి. ఇది భారతదేశంలో ఎంతో ప్రసిద్ధి చెందిన రాష్ట్రాలలో ఒకటి. రాజస్థాన్ ఒకప్పుడు శక్తివంతమైన రాజపుత్రుల నివాసం. వీరి యుద్ధ సామర్థ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. జోధ్‌పూర్ నుంచి జైసల్మేర్ వరకు విస్తరించిన థార్ ఎడారి, శేఖావతి ప్రాంతంలోని చరిత్రాత్మక ప్రదేశాలు, అజ్మీర్, రణక్‌పూర్ వంటి పవిత్ర ప్రదేశాలు, అరావలి పర్వతాల అందాలు అందరి దృష్టిని ఆకర్షిస్తాయి. రాజస్థాన్ రాజ్యవైభవం, సంపద, శిల్ప కళలతో కూడిన వాతావరణంతో పూరితమై ఉంటుంది.రాజస్థాన్‌లో అందమైన కోటలు, చారిత్రాత్మక నగరాలు, అడవిలోని క్యాంపులు మాత్రమే కాకుండా ఇంకా చాలానే ఉన్నాయి. వీటి గురించి చాలా మందికి తెలియకపోవడం వల్ల ఇవి ఇప్పటికీ రహస్యంగా ఉంటున్నాయి. మన్వర్: థార్ ఎడారిలోని జోధ్‌పూర్, జైసల్మేర్ మధ్య ఉన్న మన్వర్ రిసార్టు అనేది ఎడారి అందాలను ఆహ్లాదకరంగా ఆస్వాదించడానికి ఒక మంచి ప్రదేశం. అక్కడ ఉన్న మన్వర్ డెసర్ట్ క్యాంప్‌లో మీరు ప్రశాంతతను, ప్రశాంత వాతావరణాన్ని ఆస్వాదించవచ్చు. ఎడారిలో ఒంటెలపై ప్రయాణిస్తూ రాత్రి క్యాంప్‌లోకి వెళ్ళడం ఎంతో ప్రత్యేకమైన అనుభవం. రాజస్థానీ కళాకారుల ప్రదర్శనలు కూడా మీకు ఆహ్లాదాన్ని ఇస్తాయి. డుంగర్పూర్: డుంగర్పూర్ రాయల్టీతో నిండి అద్భుతమైన చారిత్రాత్మక ప్రదేశాలను కలిగి ఉంది. ఈ ప్రాంతంలో కొండలు, పురాతన తెగలు ఉన్నాయి. నగఫణి పర్శ్వనాథ్, దేవో సోమనాథ్, గలియకోట్ వంటి ప్రదేశాలు పర్యాటకులను ఆకట్టుకుంటాయి. డుంగర్పూర్‌లో పర్యాటకులు ఒంటె సవారీలు, పర్యాటక క్షేత్రాలు, కవాతులు, జాతరలు, నృత్య ప్రదర్శనలు వంటి అనేక విభిన్నమైన అనుభవాలను పొందవచ్చు.బార్మేర్: థార్ ఎడారిలో లోతైన బార్మేర్ గ్రామం అక్కడి మట్టి ఇళ్ళు, కఠిన వాతావరణంతో ప్రసిద్ధి చెందింది. అద్భుతమైన కోటలు, ఆలయాలు ఈ ప్రదేశానికి ప్రత్యేక ఆకర్షణలు. పర్యాటకులు ఎడారిలోని అందాలను ఆస్వాదించేందుకు ఇక్కడకి ఎక్కువగా వస్తుంటారు.రావ్లా నార్లై: ఉత్తర రాజస్థాన్‌లో ఉన్న రావ్లా నార్లై అనేది 17వ శతాబ్దానికి చెందిన కోట. ఇక్కడ ఉన్న చారిత్రాత్మక విల్లు, అద్భుతమైన ఆలయాలు, కోటలు పర్యాటకులను ఆకర్షిస్తాయి.జవాయి లియోపార్డ్ క్యాంప్: జవాయి లియోపార్డ్ క్యాంప్ అనేది రాజస్థాన్‌లోని ఒక రహస్యంగా ఉన్న అత్యంత విలాసవంతమైన క్యాంప్. అక్కడ రాత్రి గాలి పీల్చుతూ, లియోపార్డులను, పక్షులను చూడటం పర్యాటకులను ఆకర్షించే ప్రధాన అంశాలు. మండవా: మండవా అనేది రాజస్థాన్‌లోని షేఖావతి ప్రాంతంలోని నగరం. ఇక్కడ ఉన్న అద్భుతమైన కోటలు, హవేలీలు ఈ నగరానికి ప్రధాన ఆకర్షణలు. మట్టిపనితో చేసిన ఇళ్ళు, శిల్ప కళలు పర్యాటకులను ఆకర్షిస్తాయి.ఓసియన్: ఓసియన్ అనేది జోధ్‌పూర్ జిల్లాలో ఉన్న ఒక పురాతన నగరం. ఇక్కడ ఉన్న పురాతన ఆలయాలు ఆ గాథలను మనకు తెలియజేస్తాయి. ఎడారిలో ఉండే ఈ నగరంలో ఒంటె, ఏనుగు సవారీలు, జీప్ సఫారీలు ప్రధాన ఆకర్షణలు. బుండి: బుండి హడోటి ప్రాంతంలోని ఒక నగరం. ఇక్కడ ఉన్న కోటలు, మేడలు ఈ ప్రాంతానికి ప్రసిద్ధి.

# ఈ వస్తువులను పంచుకోవడం ఎంత ప్రమాదకరమో తెలుసా..?




వాస్తు శాస్త్రం ప్రకారం కొన్ని వ్యక్తిగత వస్తువులను ఎవరితోనూ పంచుకోవద్దని చెబుతారు. ఇవి పంచుకోవడం వల్ల మన అదృష్టం తగ్గిపోవచ్చు, ప్రతికూల శక్తులు చేరొచ్చని నమ్మకం. ముఖ్యంగా గడియారం, చెప్పులు, చీపురు, దుస్తులు, ఉంగరాలు వంటి వస్తువులు మన జీవితంపై ప్రభావం చూపుతాయి. వాస్తు శాస్త్రం ప్రకారం కొన్ని వ్యక్తిగత వస్తువులను ఎవరితోనూ పంచుకోవద్దు. ఇవి పంచుకోవడం వల్ల మన జీవితంలో దురదృష్టం, ప్రతికూల శక్తులు చేరుతాయని నమ్మకం. కొన్ని వస్తువులు మన అదృష్టాన్ని దోచుకుంటే మరికొన్ని ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని చెబుతారు. గడియారం: గడియారాన్ని ఎవరికి ఇచ్చినా, ఎవరి గడియారాన్ని తీసుకున్నా అనర్థమే. వాస్తు ప్రకారం గడియారం కేవలం సమయాన్ని చెప్పడానికి కాదు. అది మన జీవితంలో ఉన్న శుభ, అశుభ సమయాలను సూచిస్తుంది. ఒక వ్యక్తి చెడు దశలో ఉన్నప్పుడు అతని గడియారాన్ని ధరిస్తే ఆ ప్రతికూల శక్తి మనపై ప్రభావం చూపుతుంది. అదే విధంగా మన గడియారాన్ని వేరొకరు వాడితే మన అదృష్టం వారివైపు వెళ్లిపోతుందని నమ్ముతారు. చెప్పులు, బూట్లు: ఎవరైనా చెప్పులు, బూట్లు అడిగినా ఇవ్వకూడదు. ఇలా చేయడం వల్ల శని ప్రభావం పెరిగి జీవితంలో అనుకోని ఇబ్బందులు రావచ్చని అంటారు. చెప్పులు మన దారిని సూచిస్తాయి. కనుక అవి ఇతరులకు ఇచ్చినప్పుడు మన జీవితంలో అస్థిరత ఏర్పడే అవకాశం ఉంది.చీపురు: వాస్తు శాస్త్రం ప్రకారం లక్ష్మీదేవి చీపురులో నివసిస్తుందని నమ్మకం. ఇంట్లో దరిద్రాన్ని తొలగించడానికి చీపురుని ఉపయోగిస్తారు. అయితే దీనిని ఎవరికీ ఇవ్వకూడదు. ఇలా చేస్తే ఇంట్లో ఉన్న లక్ష్మీదేవి కుంగిపోతుందని, తద్వారా దరిద్రం పెరిగే అవకాశముందని అంటారు. చీపురు ఉపయోగించేటప్పుడు కూడా దానిని శుభ సమయాల్లో మాత్రమే మార్చాలని సూచిస్తారు. దుస్తులు: పెండ్లి దుస్తులను ఎవరితోనూ పంచుకోవద్దు. ఇవి వ్యక్తిగత శుభాన్ని సూచిస్తాయి. కనుక ఇతరులకు ఇచ్చినప్పుడు మన వైవాహిక జీవితంలో సమస్యలు రావచ్చని నమ్ముతారు. అలాగే రోజువారీ దుస్తులను కూడా ఎవరితోనూ పంచుకోవద్దు. మన శరీరంలో ఉష్ణోగ్రత, శరీరధ్వని దుస్తుల ద్వారా నిలుస్తాయి. ఇతరులు మన దుస్తులను వాడితే మన శక్తి తగ్గిపోతుందని, మన అదృష్టం క్షీణిస్తుందని అంటారు. సుగంధ ద్రవ్యం: సుగంధ ద్రవ్యం మన మనసుకు, వ్యక్తిత్వానికి మంచి ప్రభావాన్ని కలిగిస్తుంది. అయితే దీన్ని ఎవరితోనూ పంచుకోవద్దు. ఇతరులకు ఇచ్చినప్పుడు మన శరీరంలోని సహజ గుణాలు మారతాయని, మన ఆకర్షణ తగ్గిపోతుందని నమ్మకం. ఉంగరాలు, గాజులు: తొడిగే ఉంగరాలు, గాజులను ఎవరితోనూ పంచుకోవద్దు. ఇవి మన జీవనశైలికి సంబంధించి శుభశక్తిని కలిగి ఉంటాయి. ఇతరులకు ఇచ్చినప్పుడు మన ఆరోగ్యం, ఆర్థిక స్థితి దెబ్బతింటాయని అంటారు.

# ట్యాబ్లెట్ షీట్‌పై ఈ సీక్రెట్ కోడ్స్ ఉంటే జాగ్రత్త..




వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా ఔషధాన్ని తీసుకోకూడదని ప్రభుత్వం హెచ్చరిస్తూ ఉంటుంది. కొన్ని రకాల మందుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి యాంటీబయాటిక్స్ తో పాటు కొన్ని రకాలైన మందుల మీద కొన్ని సీక్రెట్ కోడ్స్ ను ముద్రిస్తుంది. అందులో భాగంగానే మనం ట్యాబ్లెట్ షీట్ మీద ఎరుపు గీతను చూడొచ్చు. అసలు ట్యాబ్లెట్ షీట్ పై ఉండే ఈ సీక్రెట్ కోడ్స్ గురించి తెలుసా.. మెడికల్ షాపులో మీరు మందులు కొనేందుకు వెళ్లినప్పుడు కొన్నింటిపై నిలువుగా ఒక ఎరుపు గీత కనపడుతుంది. ఈ రెడ్ లైన్ ఎందుకో మీరెప్పుడైనా గమనించారా.. దీని వెనుక ఓ ఇంట్రస్టింగ్ విషయం ఉంది. కొన్ని రకాల ట్యాబ్లెట్ షీట్లు, బాటిల్స్ పై ఈ ఎరుపు గీతను మనం చూడొచ్చు. దీని అసలు అర్థం ఏంటంటే.. ఏ మందుల మీదైతే ఈ లైన్ ఉంటుందో అది డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తీసుకోవడం ప్రమాదకరమని అర్థం. అంటే, మనం డాక్టర్ రాసిన ప్రిస్క్రిప్షన్‌ను ఫార్మసిస్ట్‌కు ఇస్తేనే, వారు మనకు ఆ మందు ఇస్తారు.. ఎందుకంటే సాధారణ అనాసిన్ పారాసెటమాల్ వంటి కొన్ని మాత్రలలో ఈ ఎరుపు గీత ఉండదు, అందుకే మనం వాటిని ఫార్మసీలలో సులభంగా పొందొచ్చు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఈ ఎర్రటి లైన్ కలిగిన మాత్రలను కొనడం లేదా అమ్మడం చట్టవిరుద్ధం. ఈ కోడ్ అర్థం తెలుసా.. ఈ ఎరుపు గీతను దాటి వెళ్తే అందులో కొన్ని సింబల్స్ కూడా మనం గమనించవచ్చు. ముఖ్యంగా ఆర్ ఎక్స్ అని రాసి ఉంటుంది. ఇవి వైద్యుని సిఫార్సు స్థితిని సూచిస్తాయి... వాటిలో కొన్ని ముఖ్యమైనవి ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఆర్‌ఎక్స్ కోడ్ అర్థం ఏంటంటే.. ఒకసారి డాక్టర్ ఫలానా మందును ప్రిస్క్రిప్షన్ రూపంలో రాసిస్తే.. కొన్ని రోజుల తర్వాత మళ్లీ వాటిని కొనాల్సి వచ్చినప్పుడు మనకు ఎలాంటి ప్రిస్క్రిప్షన్ అవసరం ఉండదు. మామూలుగానే మనం వాటిని తీసుకోవచ్చు అన్నమాట. అలాగే వన్ టైం యూజ్ కోసం మాత్రమే రాసే మందులు కొన్ని ఉంటాయి.

# పిల్లల్లో డయాబెటిస్..
## ఇలా చేశారంటే షుగర్ బలాదూరే



ఈ రోజుల్లో చిన్న పిల్లలలో కూడా డయాబెటిస్ సమస్య పెరుగుతోంది. గతంలో ఈ వ్యాధి ఎక్కువగా పెద్దలలో కనిపించేది, కానీ ఇప్పుడు దాని ప్రభావం పిల్లలలో కూడా కనిపిస్తోంది. తల్లిదండ్రులు కొన్ని ఆరోగ్య విషయాలపై శ్రద్ధ వహిస్తే దీనిని మొదట్లోనే నివారించవచ్చని.. పిల్లలకు మంచి భవిష్యత్తును అందించవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ కేసులు భారీగా పెరుగుతున్నాయి.. ఒకప్పుడు పెద్దలలో, వృద్ధులలో కనిపించే మధుమేహం (డయాబెటిస్) వ్యాధి.. ఇప్పుడు యువత, చిన్న పిల్లలను కూడా ప్రభావితం చేస్తోంది. భారతదేశంలోని పిల్లలలో ఈ వ్యాధి వేగంగా పెరుగుతోందని.. ఇది ఆందోళన కలిగించే అంశమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పుడే తమ జీవితాన్ని ప్రారంభించే పిల్లలు. చిన్న వయస్సులోనే ఇటువంటి వ్యాధులకు గురికావడం వలన అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.. చిన్న వయస్సులోనే మధుమేహం అభివృద్ధి చెందడం వల్ల ఊబకాయం, మూత్రపిండాలు, కాలేయ సమస్యలు వంటి ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అటువంటి పరిస్థితిలో, పిల్లలలో పెరుగుతున్న మధుమేహ కేసుల గురించి తల్లిదండ్రులందరికీ సరైన అవగాహన ఉండాలి.. అప్పుడే ఈ వ్యాధికి కళ్లెం వేయొచ్చు..ఇలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు.. మధుమేహం కారణాలు, లక్షణాలు.. పలు విషయాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. ఆ తర్వాత మాత్రమే తల్లిదండ్రులు తమ పిల్లలను డయాబెటిస్ వ్యాధి నుంచి రక్షించుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవచ్చు.. వారిని ఆరోగ్యంగా చూసుకోవచ్చు.. పిల్లలకు ఎలాంటి పరిస్థితుల్లో డయాబెటిస్ వస్తుంది..? పిల్లలు ఇప్పుడు ఆరోగ్యకరమైన.. ఇంట్లో వండిన ఆహారాన్ని తినేందుకు ఇష్టపడటం లేదు.. బయట దొరికే ఫాస్ట్ ఫుడ్, ప్యాక్ చేసిన స్నాక్స్ తినడానికి ఎక్కువగా ఇష్టపడుతున్నారు. పిజ్జా, బర్గర్, చిప్స్, చాక్లెట్, శీతల పానీయాలు, ప్యాక్ చేసిన జ్యూస్‌లలో చాలా చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వు లాంటివి ఉంటాయి.. ఇవి శరీరంలోని ఇన్సులిన్‌ను క్రమంగా బలహీనపరుస్తుంది. దీని కారణంగా, రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది.. అంతేకాకుండా చిన్నారుల్లో డయాబెటిస్ ప్రమాదం పెరుగుతుంది. గతంలో పిల్లలు ఎక్కువగా బయట ఆడుకుంటూ, పరిగెత్తుకుంటూ ఉండేవారు.. కానీ ఇప్పుడు మొబైల్, టీవీ, వీడియో గేమ్‌లతో బిజీగా మారడం వల్ల శారీరక శ్రమ చాలా తగ్గిపోయింది. శరీరం సరిగ్గా చురుగ్గా లేనప్పుడు, కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేకపోతుంది.. ఇది మధుమేహం ప్రమాదాన్ని పెంచుతుంది. తల్లిదండ్రులలో లేదా తాతా, మామలలో ఎవరికైనా డయాబెటిస్ ఉంటే.. పిల్లలకు కూడా అది వచ్చే అవకాశాలు పెరుగుతాయి. అయితే, అలాంటి ప్రతి బిడ్డకు డయాబెటిస్ వస్తుందని కూడా లేదు.. కానీ ఆహారం, జీవనశైలి సరిగ్గా లేకపోతే, వ్యాధి త్వరగా వచ్చే అవకాశం ఉంది.. కాబట్టి, ఇప్పటికే తమ కుటుంబంలో మధుమేహం ఉన్నవారు తమ పిల్లల ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలి.పిల్లలపై చదువు ఒత్తిడి, అధిక స్క్రీన్ సమయం వల్ల నిద్ర లేకపోవడం, ఒత్తిడి కూడా మధుమేహానికి ప్రధాన కారణాలుగా మారవచ్చు. శరీరానికి విశ్రాంతి లభించనప్పుడు లేదా మనస్సు చాలా ఒత్తిడికి గురైనప్పుడు, హార్మోన్ల సమతుల్యత చెదిరిపోతుంది.. ఇది జీవక్రియను ప్రభావితం చేస్తుంది.. మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. పిల్లలకు ఇంట్లో తయారుచేసిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినిపించండి.. బయటి ఫాస్ట్ ఫుడ్ తినడం తగ్గించండి. రోజుకు కనీసం 1-2 గంటలపాటు ఆటలు లేదా శారీరక శ్రమను ప్రోత్సహించండి. వ్యాయామం చేయిస్తూ ఉండండి.. తీపి పదార్థాలు, శీతల పానీయాల అలవాటును క్రమంగా తగ్గించండి. వారి నిద్రను జాగ్రత్తగా చూసుకోండి.

# భారత్ - పాక్ మ్యాచ్‌కు 60 కోట్ల వ్యూస్



ఆదివారం జరిగిన చాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన హైఓల్టేజ్ మ్యాచ్ విశేష ప్రేక్షకాదరణ పొందింది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులు ఈ మ్యాచ్‌ను వీక్షించగా, జియోసినిమా మరియు స్టార్ స్పోర్ట్స్ ప్లాట్‌ఫారమ్‌లలో 60.5 కోట్ల వ్యూస్ నమోదు అయ్యాయి. పాకిస్థాన్ ఇన్నింగ్స్ ఆరంభం సమయంలో 6.8 కోట్ల వ్యూస్ ఉన్నా, విరాట్ కోహ్లీ తన అద్భుతమైన సెంచరీ పూర్తి చేసి భారత్‌ను విజయపథంలో నడిపేసరికి ఈ సంఖ్య 60 కోట్ల మార్క్ దాటింది. క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు ఏ మ్యాచ్‌కు ఇంతటి వ్యూస్ రాలేదని విశ్లేషకులు తెలిపారు. భారత్‌ను ఓడించేందుకు పాకిస్థాన్ జట్టు ప్రత్యేక వ్యూహాలను రచించుకుంది. రెగ్యులర్ కోచ్ అకిబ్ జావేద్‌ను పక్కన పెట్టి, మాజీ క్రికెటర్ ముదస్సర్ నాజర్‌ను స్పెషల్ కోచ్‌గా నియమించుకుంది. అయితే మ్యాచ్‌లో వారి వ్యూహాలు విఫలమయ్యాయి. సాధారణంగా పేస్ బౌలింగ్ దళంతో బలంగా కనిపించే పాకిస్థాన్ జట్టు, భారత బ్యాటింగ్ ధాటికి తట్టుకోలేకపోయింది. బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ పాక్ తేలిపోయింది. ఈ ఓటమి తర్వాత క్రికెట్ విశ్లేషకులు పాక్ జట్టు ప్రణాళికలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. భారత్ ఘన విజయాన్ని సాధించిన నేపథ్యంలో విరాట్ కోహ్లీ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, క్రీజులో ఎక్కువ సమయం గడపాలని ముందుగానే నిర్ణయించుకున్నట్లు చెప్పారు. సహచర ఆటగాళ్లను కొనియాడుతూ, గిల్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించాడని ప్రశంసించారు. భారత జట్టు విజయంపై రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, చిరంజీవి, లోకేశ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు భారత జట్టుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయాన్ని అభిమానులు కూడా అత్యంత ఉత్సాహంగా జరుపుకుంటున్నారు.

# భారత్ ఘన విజయం



ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ రెండో విజయాన్ని నమోదు చేసింది. పరుగులయంత్రం విరాట్ కోహ్లీ(100) మరోసారి బ్యాట్ ఝులిపించి, శతకొట్టడంతో ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్లతో ఘన విజయం సాధించింది. ఇక ఈ మెగాటోర్నీలో రెండో ఓటమిని చవిచూసిన పాక్ సెమీస్ ఆశలు అడియాశలయ్యాయి. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ బ్యాటర్లను భారత బౌలర్లు ముప్పుతిప్పలు పెట్టారు. కట్టడిగా బౌలింగ్ చేసిన పాక్‌ను 242 పరుగుల తక్కువ స్కోరుకే ఆలౌట్ చేశారు. పాక్ బ్యాటర్లలో సౌద్ షకీల్ (62) హాఫ్ సెంచరీతో రాణించగా.. మహమ్మద్ రిజ్వాన్ (46), కుష్దిల్ షా(38) ఫర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్(3/40) మూడు వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా తలో వికెట్ తీసారు. హార్దిక్ పాండ్యా(2/31)కు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన టీమిండియా 42.3 ఓవర్లలో 4 వికెట్లకు 244 పరుగులు చేసి గెలుపొందింది. విరాట్ కోహ్లీ 100 (111 బంతుల్లో 7ఐ4) అజేయ శతకంతో చెలరేగగా.. శ్రేయస్ అయ్యర్ 56(67 బంతులు: 5ఐ4, 1ఐ6) హాఫ్ సెంచరీలతో రాణించారు. శుభ్‌మన్ గిల్ 46(52 బంతులు: 7ఐ4) కీలక ఇన్నింగ్స్ ఆడారు. 242 పరుగుల సాధారణ లక్ష్య ఛేదనకు దిగిన భారత్కు ఆశించిన శుభారంభం దక్కలేదు. కానీ కెప్టెన్ రోహిత్ శర్మ దూకుడుగా ఇన్నింగ్స్ను ఆరంభించడం భారత్‌కు కలిసొచ్చింది. ఓ భారీ సిక్సర్‌తో పాటు మూడు బౌండరీలు బాది భారత ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారంభించాడు. పుల్ షాట్‌తో అతను కొట్టిన భారీ సిక్సర్ ఈ మ్యాచ్‌కే హైలైట్గా నిలిచింది. దూకుడుగా ఆడుతున్న రోహిత్ శర్మ(20)ను షాహిన్ షా అఫ్రిది స్టన్నింగ్ యార్కర్‌తో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఈ క్రమంలో క్రీజులోకి విరాట్ కోహ్లీ రాగా.. శుభ్‌మన్ గిల్ దూకుడుగా ఆడి ఒత్తిడిని తగ్గించాడు. మరోవైపు విరాట్ కోహ్లీ తనదైన సింగిల్స్, క్విక్ డబుల్స్ స్ట్రైక్ రొటేట్ చేశాడు. హ్యారీస్ రౌఫ్ బౌలింగ్‌లో ట్రేడ్ మార్క్ బౌండరీలతో కోహ్లీ అంతర్జాతీయ వన్డేల్లో 14 వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఇక హాఫ్ సెంచరీకి చేరువైన శుభ్‌మన్ గిల్‌ను అబ్రర్ అహ్మద్ స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 69 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

# జీలకర్రతో ఆ సమస్యలన్నిటికీ చిటికెలో రిలీఫ్



జీలకర్ర భారతీయ వంటశాలలలో ప్రధానమైన మసాలా దినుసు. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన జీలకర్రను ఎన్నో రకాల సమస్యలకు విరుగుడుగా తీసుకుంటారు. ఇనుము, మెగ్నీషియం, కాల్షియం వంటి ముఖ్యమైన పోషకాలు ఇందులో సమృద్ధిగా ఉంటుంది. ఇందులో థైమోల్, కుమినాల్డిహైడ్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. జీర్ణ సమస్యలను తగ్గించే యాంటీఆక్సిడెంట్ లక్షణాల కారణంగా దీనిని శతాబ్దాలుగా సాంప్రదాయ వైద్యంలో ఉపయోగిస్తున్నారు. జీలకర్రపై 2023లో జరిపిన ఒక అధ్యయనంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలను కనుగొన్నారు. జీలకర్ర వల్ల బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం, జీర్ణ ఆరోగ్యం, రక్తంలో చక్కెర నియంత్రణ, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలకు కూడా చెక్ పెట్టేంత అద్భుతమైన ప్రయోజనాలున్నాయని కనుగొన్నారు. జీలకర్ర గింజలు యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ ప్రభావాలు, క్యాన్సర్ నిరోధక లక్షణాలను అధికంగా కలిగి ఉన్నాయి. జీర్ణక్రియ, రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్ స్థాయిలపై ఇవి ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతున్నాయని తేలింది. జీలకర్రను ఆహారంలో చేర్చుకోవడం అంటే మొత్తం ఆరోగ్యాన్ని గాడిలో పెట్టుకోవడమే అని పరిశోధకులు తెలిపారు. అధ్యయనం ఫలితాలను ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ అండ్ హెల్త్ సైన్సెస్‌లో ప్రచురించారు. వీటి నుంచి పూర్తి బెనిఫిట్స్ పొందడానికి వీటిని పచ్చివే నోటిలో వేసుకుని నమలొచ్చు. లేదా నీటిలో మరిగించుకుని కూడా తీసుకోవచ్చు. రెండి పద్ధతులు రెండు విభిన్న ప్రయోజనాలను అందిస్తాయి. జీలకర్రను నమలడం వల్ల లాలాజలం ఉత్పత్తి పెరుగుతుంది. జీర్ణక్రియను నేరుగా ప్రేరేపిస్తుంది. లాలాజలంలో విడుదలయ్యే ఎంజైమ్‌లు ఆహారాన్ని మరింత సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి. కడుపు ఉబ్బరం, అజీర్ణాన్ని తగ్గిస్తాయి. జీలకర్ర నమలడం వల్ల నోటి ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. జీలకర్రలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి నోటి బాక్టీరియాతో పోరాడటానికి, దుర్వాసన చిగుళ్ల ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి సహాయపడతాయి. నమలడం వల్ల చిగుళ్లలో రక్త ప్రసరణ కూడా పెరుగుతుంది, మొత్తం నోటి ఆరోగ్యానికి ఇది తోడ్పడుతుంది. మీరు మార్నింగ్ సిక్‌నెస్‌తో ఇబ్బంది పడుతుంటే, జీలకర్ర మీకు మంచి ఔషధం. ఇందులోని సుగంధ సమ్మేళనాలు వికారం, మార్నింగ్ సిక్‌నెస్ నుండి త్వరగా ఉపశమనం కలిగిస్తాయి. వీటిని నోటితో నమలడం వల్ల కడుపు నొప్పి తగ్గుతుంది, వాంతులు నివారించబడతాయి.

# వన్డేల్లో చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ..



భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. దుబాయ్‌లోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో 14,000 పరుగులు పూర్తి చేశాడు. ఈ మ్యాచ్‌కు ముందు 35 ఏళ్ల కోహ్లీ ఈ ఘనత సాధించేందుకు 15 పరుగులు చేయాల్సి ఉంది. విరాట్ కోహ్లీ వన్డేల్లో 14 వేల పరుగులు పూర్తి చేశాడు. ఈ మైలురాయిని అత్యంత వేగంగా చేరుకున్న వ్యక్తి కోహ్లీనే. 287 వన్డే ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ 14 వేల పరుగులు పూర్తి చేశాడు. ఈ విషయంలో కోహ్లీ టెండూల్కర్‌ను వెనక్కినెట్టాడు. టెండూల్కర్ 350 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 14 వేల పరుగులు చేసిన ఆటగాడిగా భారత స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ నిలిచాడు. అతను సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కరలను వెనక్కి నెట్టాడు. వన్డే ఇంటర్నేషనల్‌లో 14 వేల పరుగులు చేసిన భారత్ నుంచి మూడో ఆటగాడిగా, మొత్తంగా రెండో ఆటగాడిగా నిలిచాడు. పాకిస్థాన్‌పై 15 పరుగులు చేసిన తర్వాత విరాట్ కోహ్లీ ఈ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. విరాట్ కోహ్లీ 14 వేల పరుగులు చేయడానికి 299 మ్యాచ్‌ల్లో 287 ఇన్నింగ్స్‌లు పట్టింది. సచిన్ టెండూల్కర్ 350 ఇన్నింగ్స్‌ల్లో 14 వేల పరుగులు పూర్తి చేశాడు. కాగా.. కుమార సంగక్కర 378 ఇన్నింగ్స్‌ల్లో 14 వేల పరుగులు పూర్తి చేశాడు. పాకిస్థాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ భారత్ తరఫున అత్యధిక క్యాచ్‌లు పట్టిన ఫీల్డర్‌గా కూడా నిలిచాడు. ఈ విషయంలో భారత మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ 25 ఏళ్ల రికార్డును కింగ్ కోహ్లీ బద్దలు కొట్టాడు. అజారుద్దీన్ వన్డేల్లో 156 క్యాచ్‌లు అందుకున్నాడు. అంతర్జాతీయ వన్డేల్లో కోహ్లీ 158 క్యాచ్‌లు అందుకున్నాడు.

# టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ భారీ ఫీట్..




ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా చైనామన్ స్పిన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ అద్భుత ప్రదర్శన చేశాడు. ఈ హై ప్రెజర్ మ్యాచ్‌లో కుల్దీప్ 3 వికెట్లు తీశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కుల్దీప్ 300 వికెట్లు కూడా పూర్తి చేసుకున్నాడు. దీంతో వన్డే ఇంటర్నేషనల్‌లో వికెట్ల పరంగా ఇర్ఫాన్ పఠాన్‌ను యాదవ్ వెనక్కి నెట్టాడు. గత కొన్ని రోజులుగా అతని ఫామ్ టీమ్ ఇండియాకు ఆందోళన కలిగించింది. అయితే కుల్దీప్ పాకిస్తాన్‌పై గొప్పగా పునరాగమనం చేశాడు. చైనామాన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ ఈ మ్యాచ్‌లో సల్మాన్ అఘాను తన మొదటి బాధితుడుగా చేశాడు. తర్వాతి బంతికి షాహీన్ అఫ్రిదిని అవుట్ చేశాడు. హ్యాట్రిక్ తీయడం మిస్ అయినప్పటికీ.. 9 ఓవర్లు బౌలింగ్ చేసిన కుల్దీప్ 4.40 ఎకానమీ వద్ద 40 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు వచ్చినప్పుడు అతని ఖాతాలో మొత్తం 299 వికెట్లు ఉన్నాయి. 22.50 సగటుతో కుల్దీప్ ఈ వికెట్లు తీశాడు. ఈ సమయంలో అతని అత్యుత్తమ బౌలింగ్ ఫిగర్ 25 పరుగులకు ఆరు వికెట్లు. ఇది కాకుండా అంతర్జాతీయ క్రికెట్‌లో కుల్దీప్ ఎనిమిది సార్లు ఐదు వికెట్లు పడగొట్టాడు. బంగ్లాదేశ్‌పై కుల్‌దీప్‌కు ఎలాంటి వికెట్ దక్కలేదు. ఇదే సమయంలో పాకిస్తాన్‌పై మూడు వికెట్లు తీయడంతో అతని అంతర్జాతీయ వికెట్ల సంఖ్య 302కి చేరుకుంది.చాంపియన్స్ ట్రోఫీలో అత్యంత చర్చనీయాంశమైన మ్యాచ్‌లో భారత్ తన బౌలర్ల అద్భుత ప్రదర్శనతో ఆదివారం 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటవడం గమనార్హం. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ జట్టులో సౌద్ షకీల్ (62), మహ్మద్ రిజ్వాన్ (46) కొంత సేపు ఆడగలిగారు. భారత్ తరఫున కుల్దీప్ యాదవ్ మూడు వికెట్లు, హార్దిక్ పాండ్యా రెండు వికెట్లు తీశారు. ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు అంతర్జాతీయ క్రికెట్‌లో కుల్దీప్ యాదవ్ 299 వికెట్లు సాధించాడు. సల్మాన్ అఘా ఔట్ అయిన వెంటనే అతను తన 300 వికెట్లను పూర్తి చేశాడు. 2017లో భారత్ తరఫున అరంగేట్రం చేసిన కుల్దీప్ ఇప్పటివరకు భారత్ తరఫున 109 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 106 ఇన్నింగ్స్‌లలో 174 వికెట్లు తీశాడు. అంతర్జాతీయ టీ20లో 40 మ్యాచుల్లో 69 వికెట్లు, టెస్టుల్లో 56 వికెట్లు తీశాడు.

# టీ మిండియాకు భారీ షాక్...!




ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాపై తొలి విజయంతో జోరుమీదున్న టీమిండియాకు భారీ షాక్ తగిలింది. పాకిస్థాన్‌తో జరుగుతున్న హైఓల్టేజ్ మ్యాచ్ సందర్భంగా స్టార్ పేసర్ షమికి గాయం తిరగబెట్టినట్టు తెలుస్తోంది. మ్యాచ్ ఆరంభంలోనే షమీ మైదానం వీడాడు. తొలి స్పెల్‌లో మూడు ఓవర్లు మాత్రమే వేసిన షమీ 13 పరుగులు ఇచ్చాడు. ఇన్నింగ్స్ ఐదో ఓవర్లో నాలుగో బంతి వేసిన అనంతరం షమీ నొప్పితో బాధపడ్డాడు. దాంతో మైదానంలోకి ఫిజియోలు రాగా.. చీల మండ ప్రదేశంలో నొప్పిగా ఉన్నట్లు వారికి షమీ సూచించాడు. ఈ ఓవర్‌ను పూర్తి చేసిన అనంతరం షమీ నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లిపోయాడు. షమీ చీలమండ గాయంతో 15 నెలల పాటు భారత జట్టుకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో చివరిసారిగా ఆడిన అతను అనంతరం చీలమండ గాయానికి శస్త్ర చికిత్స తీసుకున్నాడు. పూర్తిగా కోలుకొని మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించాడు. ఇటీవలే ఇంగ్లండ్‌తో జరిగిన టి20తో సిరీస్‌లో టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఆ సిరీస్‌లో రాణించి ఛాంపియన్స్ ట్రోఫీ భారత జట్టుకు ఎంపికయ్యాడు. అదే జోరుతో ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 5 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. దాంతో షమీ ఫామ్‌లోకి వచ్చాడని అంతా అనుకున్నారు. పాక్‌తో మ్యాచ్‌లోనూ అదేతరహాలో బౌలింగ్ చేశాడు. షమీ వేసిన మూడు ఓవర్లకు పాక్ బ్యాటర్లు 13 పరుగులే రాబట్టారు. తొలి ఓవర్‌లో ఐదు వైడ్స్ వేసినా.. తర్వాతి రెండు ఓవర్లలో లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేశాడు. కానీ గాయం తిరగబెట్టడంతో అసౌకర్యానికిగురైన అతను మైదానం వీడాడు.

# విరాట్ కోహ్లీ సూపర్ సెంచరీ అనుష్క శర్మ పోస్ట్ వైరల్



ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్ పై భారత్ ఘన విజయాన్ని సాధించింది. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన పోరులో టీమిండియా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సూపర్ సెంచరీతో అదరగొట్టారు. కొంతకాలంగా తనపై వస్తున్న విమర్శలకు విరాట్ అద్భుత శతకంతో సమాధానమిచ్చారు. విరాట్ మళ్లీ ఫామ్ అందుకోవడంతో అభిమానులు జోష్‌తో సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే విరాట్ కోహ్లీ భార్య నటి అనుష్క శర్మ కూడా కింగ్ సెంచరీపై ఆనందం వ్యక్తం చేశారు. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఫొటో షేర్ చేశారు. ఇండో- పాక్ మ్యాచ్‌ను ఇంటి నుంచే చూసిన అనుష్క, టీవీలో విరాట్ సెంచరీ సంబరాలను ఫొటో తీసి షేర్ చేశారు. దానికి 'లవ్', 'హైఫై' ఎమోజీలను జత చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇక సెంచరీ చేసిన తర్వాత కోహ్లీ తన మెడలోని గొలుసుకున్న వెడ్డింగ్ రింగ్‌ను ముద్దాడారు. అనుష్కకు సందేశమిచ్చేలా కెమెరాకు విజయసంకేతం చూపించారు. ప్రస్తుతం అనుష్క పెట్టిన పోస్ట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

# భక్తుల కోరికలు నెరవేర్చే వేములాడ రాజన్న

**వేములవాడ** పుణ్య క్షేత్రంలో వెలసిన దేవుడు వేములవాడ రాజన్న గా తెలుగు నాట ఎంతో ప్రసిద్ధి. ఈ ఆలయానికి పౌరాణిక, చారిత్రిక ప్రాముఖ్యత ఎంతో ఉంది. వేముల వాడ పూర్వ నామం లేంబుల వాటిక. కాలక్రమంలో "లేంబుల వాడ" గా ఆ తర్వాత "వేముల వాడగా" రూపాంతరం చెందినది. ఈ ఆలయాన్ని చోళ రాజులలో ప్రముఖుడైన రాజ రాజ నరేంద్రుడు నిర్మించినట్లు చరిత్రకాధారాలున్నాయి. క్రీ.శ. 750 నుండి 175 సంవత్సరాలపాటు చాళుఖ్యులు, ఇక్ష్వాకులు. పరి పాలించినట్లు ఇక్కడ లభ్యమైన చారిత్రక ఆదారాలను బట్టి తెలుస్తున్నది. ఒకనాడు ఈ ప్రాంతం శైవ, వైష్ణవ, జైన మతాలకు కేంద్రంగా వుండేదని తెలుస్తున్నది. అనంతర కాలంలో ఈ ప్రాతం కాకతీయుల, డిల్లీ సుల్తానుల ఆధీనంలో వున్నట్లు చరిత్రను బట్టి తెలుస్తున్నది. రాజ రాజేశ్వరుని వేములవాడ రాజన్న అని ప్రేమతో పిలుచు కుంటారు. ప్రధాన ఆలయంలో రాజరాజేశ్వరునికి కుడి వైపున రాజ రాజేశ్వరీ అమ్మవారు, ఎడమ వైపున లక్ష్మి సమేత గణపతి ఉన్నారు. ఆలయ ముఖ ద్వారం పై గజలక్ష్మి, సింహ ద్వారానికి ఎదురుగా అనంత పద్మనాభ స్వామి ఆలయం వున్నది. ఆలయం చుట్టూ బాల రాజేశ్వర, విఠలేశ్వర, ఉమామహేశ్వర, బాలా త్రిపుర సుందరీ దేవి ఆలయాలున్నాయి. సమీపంలో నగరేశ్వర, వేణుగోపాలస్వామి మొదలగు ఆలయాలున్నాయి. జగన్మాత స్వరూపిణి అయిన బద్ది పోచమ్మ ఆలయం కూడ వున్నది. దేవాలయం ప్రక్కనే వున్న ధర్మకుండం (పుష్కరిణి) చాల పవిత్రమైనదిగా భక్తులు భావిస్తారు. దక్ష యజ్ఞ సమయంలో వీరభద్రుని చేతిలో చేతులు కోల్పోయిన సూర్యభగవానుడు, ఈ పుష్కరిణిలో స్నానం చేయగా చేతులు వచ్చాయని పురాణ గాధ. దేవేరి శ్రీ పార్వతీ రాజరాజేశ్వరీదేవి సమేతుడై శ్రీ రాజరాజేశ్వరుడు లింగరూపంలో వెలసి నిత్య పూజలందు కుంటున్నాడు. శ్రీ కాశీనగరి, చిదంబరపురి, శ్రీశైల, కేదారాది శివక్షేత్రాల వలె వేములవాడ క్షేత్రం మహిమాన్వితమై భక్తకోటిని తరింప జేస్తున్నది. లేంబాల వాటికగా, భాస్కర క్షేత్రంగా, హరిహర క్షేత్రంగా నామాంతరాలు కలిగివున్న ఈ క్షేత్ర ప్రశస్తి భవిష్యత్తోత్తర పురాణంలోని రాజేశ్వర ఖండంలో పేర్కొన బడింది. కృత యుగంలో దేవేంద్రుడు లోక కంటకుడైన వృత్తాసురుడు అనే రాక్షసుని సంహరించి తదనంతరం సంక్రమించిన బ్రహ్మహత్యా పాతకం తొలగించేందుకు పలు క్షేత్రాదులు తిరుగుతూ వేములవాడ క్షేత్రానికి విచ్చేసి ధర్మకుండ పుష్కరిణిలో స్నానమాచరించి స్వామివారిని అర్చించి పునీతుడైనట్టు రాజేశ్వర ఖండంలో వివరించ బడింది. త్రేతాయుగంలో దక్షుడు గంధమాదన పర్వతంపై యజ్ఞం చేయగా, శివ యజ్ఞ





భాగలేమితో యున్న మంత్ర పూతమైన హవిస్సును సూర్యుడు తీసుకొని తన నిజబాహువులు కోల్పోయాడట. శతవత్సరముల అనంతరం సూర్యుడు విప్రుల సూచనలపై ఈ క్షేత్రంలో స్వామివారిని ఆరాధించి తిరిగి బాహువులు పొందినట్లు, అందుకే ఈ క్షేత్రానికి భాస్కర క్షేత్రమని పేరు వచ్చినట్లు పురాణాంతర్గత కథనం. దండకారణ్య ప్రాంత సంచారణ సమయంలో శ్రీ సీతారామ లక్ష్మణులు, అరణ్య వాసంలో పంచ పాండవులు ఈ క్షేత్రాన్ని సందర్శించి పూజలు చేసినట్లు, స్వామివారి కృపకు పాత్రులైనట్లు స్థలపురాణ విదితం. కాశీ, చిదంబరం, శ్రీశైలం, కేదారేశ్వరం లను పావనం చేసిన తరువాత శివుడు వేములవాడ వేంచేసాడని పురాణ కథనం. ఏ ఆలయంలోలేని ప్రత్యేక సాంప్రదాయం ఈ ఆలయంలో వున్నది. పిల్లలు పుట్టని దంపతులు పిల్లలు కలగాలని స్వామి వారికి మొక్కుకొని, పిల్లలు కలిగాక ఆ బాలునితో, ఒక కోడె దూడను తెచ్చి, ఆలయం చుట్టు తిప్పి ముందున్న స్థంబానికి కట్టి వెళతారు. దీన్నే కోడే మొక్కు అంటారు. కోడే దూడను తెచ్చుకోలేని దూర ప్రాంతం వారి సౌకర్యార్థం ప్రస్తుతం ఇక్కడ ఆ సమయానికి కోడే దూడలను అద్దెలకు ఇస్తారు. మహా శివ రాత్రి వంటి పర్వ దినాలల్లో కోడే మొక్కు చెల్లించుకొనే వారి సంఖ్య వేలలో వుండడాన్ని బట్టి చూస్తే ఈ ఆలయ ప్రాశస్త్యం ఎంత గొప్పదో తెలుస్తుంది. అదే విధంగా స్వామివారికి బెల్లం సమర్పించడం కూడ ఇక్కడున్న మరో ఆచారం. మరెక్కడాలేని మరో ఆచారం కూడ ఇక్కడ మరొకటి వున్నది. రోగాల బారిన పడిన లేక ఇతర కష్టాల బారిన పడిన స్త్రీలు రాజరాజేశ్వరునికి మొక్కుకొని అవి తీరాక ఆది బిక్షువు అడుగు జాడల్లోనే జీవితాంతం బిక్షాటన వృత్తిగా చేసుకొని, పార్వతిగా మహా శివునికే అంకితమై పోతారు. అలాంటి వారు ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో వుంటారు.శివరాత్రి రోజున మూడు లక్షలకు పైగా భక్తులు రాజరాజేశ్వర స్వామిని సేవించుకుంటారు. ఆ రోజున ప్రత్యేక పూజలు జరుపుతారు. వంద మంది అర్చకులతో మహాలింగార్చన జరుపుతారు. అర్ధరాత్రి వేళ శివునికి ఏకాదశ రుద్రాభిషేకం చేస్తారు. రాత్రివేళ దీపాలంకరణలతో దేవాలయం దేదీప్యమానంగా వెలుగుతూ ఉంటుంది. భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. వేములవాడ కరీంనగర్‌కు 36 కిమీల దూరంలో కరీంనగర్ - కామారెడ్డి దారిలో ఉంటుంది. హైదరాబాద్ నుంచీ, కరీంనగర్ నుంచీ ఎక్స్ ప్రెస్ బస్సులు నడుస్తుంటాయి. ఈ నెల 25నుండి 27వరకు మహా శివరాత్రి ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. 26న బుధ వారం ఉదయం 3.30నుండి 3.40వరకు ఆలయ శుద్ధి, మంగళ వాద్యాలు, 3.40నుండి 4.20వరకు సుప్రభాతం, 4.30నుండి 6వరకు ప్రాతః కాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనం, 7గంటలకు టిటిడి మరియు 8గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన పట్టు వస్త్రాల సమర్పణ, సాయంత్రం 4గంటలకు శివ దీక్షా స్వాముల దర్శనం, 6.05గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణ మంటపంలో మహా లింగార్చన, రాత్రి 11.35కు లింగోద్భవ కాలమందు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి ఏల్చూరి

**ఏల్చూరి సుబ్రహ్మణ్యం** ( ఆగష్టు 26, 1920 - ఫిబ్రవరి 25, 1995) ప్రసిద్ధ కవి, రచయిత, పాత్రి కేయులు. సహజ కవిగా, గొప్ప వక్తగా, ఉద్యమ ప్రవక్తగా, ప్రగతి శీల భావుకునిగా, తెలుగు సాహితీ లోకానికి సుపరిచితులు. ఆయన తెలుగు సాహిత్యంలో ప్రాముఖ్యత వహించిన అభ్యుదయ కవిత్వో ద్యమ ఆద్యుల్లో ఒకరు. అభ్యుద య కవితా యుగంలో ప్రగతి శీల భావ దురంధరులైన బెల్లం కొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయు లుతో కూడి, ఏల్చూరి సుబ్రహ్మ ణ్యం వెలువరించిన తొలి కావ్యం నయా గరా కవితల సంపుటి. అలా ముగ్గురు అభ్యు దయ నయాగరా కవులలో ఏల్చూరి ఒకరుగా నిలిచారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఏల్చూరి సుబ్రహ్మణ్యం ఆగష్టు 25, 1920న రామయ్య. సుబ్బాయమ్మ దంపతులకు జన్మించారు. మద్దులపల్లి గురుబ్రహ్మశర్మ, భాగవతుల వెంకట సుబ్బారావు, అక్కిరాజు రామాపతి రావు, నాయని సుబ్బారావు తదితరుల వద్ద చిన్ననాడు విద్యా బుద్ధులు నేర్చారు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఇంట్లోనే ఉండి, విజయవాడ యస్.ఆర్.ఆర్ కళాశాలలో బి.ఎ. డిగ్రీ చేశారు. కవి సామ్రాట్ శిష్యుడు అయిన నందమూరి తారక రామారావు తో చిన్ననాటి నుండి స్నేహం ఉంది. అలాగే కొంగర జగ్గయ్య, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ప్రాణ స్నేహితుల్లా మెదిలారు. కుందుర్తి ఆంజనే యులు, బెల్లంకొండ రామ దాసు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురు విద్యార్థి దశలో చదువుతున్న రోజులలో పరిచయస్తులై, తరువాతి కాలంలో "నయాగరా" కవితా సంకలనం సమ కూర్పుకు కారకులు అయినారు. .'త్రివేణి' ఆంగ్లపత్రిక సంపాదకులు కోలవెన్ను రామకోటేశ్వరరావు, దేశిరాజు కృష్ణశర్మ, బెల్లంకొండ రాఘవరావు, గుడిపాటి వెంకట చలం, గుఱ్ఱం జాషువాల స్ఫూర్తిని పొంది, పులుపుల శివయ్య, కొల్లా వెంకయ్యల వల్ల కమ్యూనిస్టు ఉద్య మంలో కాలూనారు. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అన్న పత్రికను స్థాపించి అనిసెట్టి సుబ్బా రావు, దండమూడి కేశవరావు, బెల్లంకొండ రామదాసు, దేవరకొండ బాలగంగాధర తిలక్ మొదలైన కవుల తొలి రచనలను ఆ పత్రికలో ప్రచురించారు. అదే సంవత్సరంలో 'చిత్ర' అనే పత్రికను ప్రారంభిం చారు. 1941 లో నవ్యకళా పరి షత్తును స్థాపించి అనిసెట్టి సుబ్బా రావు, కుందుర్తి ఆంజనేయులు, బెల్లంకొండ రామదాసు, సముద్రాల రామానుజాచార్య, దేవరకొండ బాల గంగాధర తిలక్, రెంటాల గోపాలకృష్ణ మొదలైన అభ్యుదయ కవులు సభ్యులుగా కొనసాగారు. అలా ఆయా కవుల రచనలతో 1943 లో 'మాఘ్యమాల' కవితా సంపుటాన్ని వెలువరించారు. శ్రీశ్రీ కవిత్వ ప్రభావ స్ఫూర్తితో 1944 ఆగస్టులో బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురి కృషితో కవితా సంకలనం 'నయాగరా' వెలువడి అభ్యుదయ



సాహిత్యోద్య మంలో అచ్చయిన తొలి కవితా సంపుటంగా నిలిచి పోయింది. అనిసెట్టి సుబ్బారావు, లక్ష్మీదేవిల పెళ్ళి కానుకగా గుంటూరులో విశ్వనాథ సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కృతం అయింది.నయాగర కవితా సంకలనంలో బెల్లంకొండ, ఏల్చూరి, కుందుర్తి ఒక్కొక్కరూ మూడేసి ఖండ కావ్యాలను రచించి 9 ఖండ కావ్యాల సంకలనంగా ప్రచురిం చారు. ఈ సంకలనంలో ...కుందుర్తి ఆంజనేయులు మూడు రచనలు... జయిస్తుంది, తరువాత, మన్యంలోబీ బెల్లంకొండ రామదాసువి...చెరసాల, నా గీతం, ఈ రోజునబీ అలాగే ఏల్చూరి సుబ్రహ్మణ్యం సంబంధిత....ప్రజాశక్తి, ఠాగూర్ చంద్ర సింగ్, విజయ ముద్ర ఖండ కావ్యాలు చేర్చ బడ్డాయి. 1956 లో తెలుగు సాహిత్యంలో ఏల్చూరి తొలి దీర్ఘ కవిత 'నవంబరు 7' విశాలాంధ్ర పత్రికలో వెలువడింది. తల్లావఝుల శివశంకర శాస్త్రి తో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఏల్చూరి నవ్య సాహిత్య పరిషత్తు సభ్యునిగా చేరి, సమావే శాలకు హాజరయ్యారు. ప్రగతిశీల ఉద్యమాలలో పాల్గొ న్నారు. వందలాది రష్యన్ కవితలను ఆంగ్ల మాధ్యమం ద్వారా అనువదించారు. నృసింహ స్వామి పై శతకం కూడా రాశారు. శ్రీరంగం శ్రీనివాసరావు, ఆరుద్ర, అబ్బూరి వరదరాజేశ్వర రావు సంయుక్తంగా రాసిన "మేమే" కావ్యాన్ని సుబ్రహ్మణ్యంకు అంకితం ఇవ్వడం విశేషం. ఆంగ్లంలో వచ్చిన వందలాది రష్యన్ కవితలను తెలుగులోకి అనువదించారు. సోవియట్ భూమి పత్రికలో సుమారు 40వేల పేజీల అనువాద రచన చేశారు అంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతుంది. అభ్యు దయ కవిగా, అంతకు మించి కృషి పాత్రికేయుడిగా ఆయన చేసిన కృషి సాటిలేనిది. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అనే పత్రికను స్థాపించి, ప్రముఖ కవుల రచనలు ప్రచురిం చారు. పొగాకు లోకం' (గుంటూరు) పత్రిక సంపాదకులుగా, 1941 - 42లో ఆంధ్ర సర్వస్వము సహాయ సంపాదకునిగా, 1954-56లో ఆకాశ వాణిలో స్క్రిప్ట్ రైటరుగా... రాయప్రోలు రాజశేఖర్, జలసూత్రం రుక్మిణనాథశాస్త్రి లతో కలిసి ఆకాశవాణికి ఎన్నో స్క్రిప్ట్ లందించారు. మద్రాస్‌లో సినిమా లకు పాటలు కూడా రాశారు. 1952లో సోషలిస్టు పత్రికలో, 1956లోనేత' పత్రిక సంపాద కులుగా, 1961-1988లో సోవియ ట్ భూమి పత్రిక సంపాదక వర్గంలో, తర్వాత మద్రాసులో అభ్యుదయ పత్రిక నిర్వాహకసభ్యునిగా పని చేశారు.ప్రముఖ వేణుగాన విద్వాంసులు ఏల్చూరి విజయ రాఘవరావు ఆయన సోదరులు కాగా, సాహితీవేత్త ఏల్చూరి మురళీధరరావు ఆయన కుమారుడు.